# ఉద్యమ కెరటం

నిజం.. రక్షతి రక్షితః


తెలుగు దినపత్రిక

UDYAMA KERATAM TELUGU DAILY

03.10.2024 గురువారం Thursday | సంపుటి (Volume): 1 సంచిక (Issue) : 167 | పేజీలు : 8 Pages : 8 | వెల: 5 RNI: TELTEL12329 | Published from : Asifabad, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahbubnagar, Medak, Nizambad, Rangareddy


## ఉప్పల్‌లో మ్యాచ్‌కు ఏర్పాట్లు

భారత్- బంగ్లాదేశ్ టీ20 సిరీస్



.. వివరాలు 7లో



# ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ భారత్

- ప్రజలు ఇందులో విరివిగా పాల్గొనాలి
- స్వచ్ఛభారత్ స్ఫూర్తిని బలోపేతం చేద్దాం
- విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్‌లో ప్రధాని



జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నా రు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలు సైతం పాల్గొ నాలని ఈసందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. 'నేను, నా యువ స్నేహితులతో కలిసి స్వచ్ఛత అభియాన్‌లో భాగమయ్యాను. మీరూ ఈ కార్యక్రమంలో భాగస్వాము లు కావాలని కోరుకుంటున్నాను. ఈ చొరవ స్వచ్ఛభారత్ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తుంది' అని మోదీ తన ఎక్స్‌లో పేర్కొన్నారు.

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 :** ప్రధాని మోదీ పిలుపుమేరకు పలువురు రాజకీయ నాయకులు స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిషన్‌రెడ్డి, రాజి వ్‌రంజన్, ముఖేశ్ మాండవీయతో పాటు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు. 2014 అక్టోబ ర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ 'స్వచ్ఛ్ భారత్' కార్యక్ర మాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్ర మం మరుగుదొడ్ల నిర్మాణం, పరిసరా లు, వ్యక్తిగత పరిశు భ్రతపై ప్రజల్లో అవగాహన కల్పిం చడం ప్రధాన లక్ష్యం. స్వచ్ఛభారత్ కార్యక్రమం విజ యవతం తమవడానికి కోట్లమంది భారతీయులే కారణమని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు.

మిగతా 6 లో

## కొండా సురేఖ వ్యాఖ్యలపై వేడెక్కిన రాజకీయం


- బిఆర్ఎస్ నేత కేటీఆర్ లక్ష్యంగా విమర్శల దాడి
- కేటీఆర్ తక్షణం సురేఖకు క్షమాపణలు చెప్పాలన్న జగ్గారెడ్డి
- కేటీఆర్ కుసంస్కారం బయటపడిందన్న సీతక్క



**హైదరాబాద్, అక్టోబర్ 2 :** సోషల్ మీడియాలో మంత్రి కొండా సురేఖను కించపరుస్తూ ట్రోల్ చేయడం..ఆమె కెటిఆర్ లక్ష్యంగా చేసిన విమర్శలతో ఇప్పుడు తెలంగాణ రాజకీయం వేడెక్కింది. బీసీ మహిళనైన తనపై అసభ్య కర పోస్టులు పెట్టడం బాధాకరమని కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను కించపరిచేలా పోస్టులు పెట్టాలని కేటీఆరే ఆ పార్టీ కార్యకర్త లకు చెప్పినట్లు ఉందన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆయన తీరుతో సినీ పరిశ్రమలో కొం తమంది ఇబ్బంది పడ్డారని అన్నారు. కొందరు హీరోయిన్లు త్వరగా పెళ్లి చేసుకుని సినిమా ఫీల్డ్ నుంచి తప్పుకోవడానికి కారణం కూడా కేటీఆర్ అని ఆరోపించారు. అంతేకాదు, నాగార్జున కుటుంబంలో చోటు చేసుకున్న పరిస్థితులకు కూడా కేటీఆర్ కారణమని ప్రస్తావించారు.

### నా విడాకులు వ్యక్తిగత విషయం

- ఎటువంటి రాజకీయ ప్రమేయం లేదు
- కొండా సురేఖ వ్యాఖ్యలపై స్పందించిన సమంత
- సాటి మనుషుల వ్యక్తిగత విషయాలని గౌరవించండి : నాగచైతన్య




.. వివరాలు 2లో

### కొండా సురేఖ వ్యాఖ్యలపై మండిపడ్డ ప్రకాశ్ రాజ్

- మా కుటుంబాన్ని వివాదంలోకి సరికాదన్న నాగార్జున
- బాధ్యత గల పదవిలో ఉండి ఇలా మాట్లాడుతారా అన్న సబిత
- కొండా సురేఖను కోర్టుకు ఈడుస్తామన్న మహిళా నేతలు
- మంత్రుల నోళ్లను ఫినాయిల్‌తో కడగాలన్న కేటీఆర్

.. వివరాలు 2లో



### గాంధీ, శాస్త్రిలకు సీఎం రేవంత్ నివాళి

**హైదరాబాద్, అక్టోబర్ 2 :** గాంధీ జయంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నివాళి అర్పించారు. బాపూఘాట్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం, పొంగులేటి, తుమ్మల, సీనియర్ నేత విహెచ్ తదితరులు పాల్గొని నివాళి అర్పించారు. అలాగే అక్కడ సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇకపోతే లాల్‌బహద్దూర్ శాస్త్రి జయంతి కూడా కావడంతో సిఎం రేవంత్ రెడ్డి తన నివాసంలో నివాళి అర్పించారు.

### డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన

- 238 ప్రాంతాల్లో నేటి నుంచి పైలట్ సర్వే
- నేడు ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి

.. వివరాలు 6లో

# మూసీ బాధితులకు అండగా బీజేపీ పోరాటం

## నేటి నుంచే కార్యాచరణ ఉంటుంది

### మూసీ బాధితులను పరామర్శించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 2 :** హైడ్రా, మూసీ కూల్చివేతల విష యంలో బీజేపీ కార్యచరణ గురువా రం ప్రకటిస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మూసీ సుందరీకరణలో భాగంగా నిర్వాసితులయ్యే బాధితు లను ఆదుకునేందుకు తమ పోరా టం ఉంటుందని ఆయన తెలిపా రు. మూసీ పరివాహక ప్రాంతాల్లో బుధవారం కిషన్ రెడ్డి పర్యటిం చారు. ఆయన వెంట బిజెపి నేత మురళీధర్ రావు తదితరులు ఉన్నారు. అంబర్‌పేట్, అసెంబ్లీ, ముసారాంబాగ్, అంబేద్కర్ నగర్, తులసి నగర్ మీదుగా కృష్ణానగర్ వరకూ బస్తీలను సందర్శించారు. కేంద్రమంత్రి స్వయంగా వెళ్లి నిర్వా సిత కుటుంబాల బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా మూసీ నిర్వాసితులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎదుట తమ గోడు వెల్లబోసుకున్నారు. ఇళ్లు కోల్పోతే రోడ్డున పడే పరిస్థితి వస్తుందంటూ కిషన్ రెడ్డి ఎదుట కన్నీటి పర్యంతం అయ్యారు.

మిగతా 2 లో



5 లో..

తెలంగాణకు రెండురోజుల

### వర్ష హెచ్చరిక

హన్మకొండ జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మహిళల మృతి



6 లో..

### హైడ్రాకు మరిన్ని అధికారాలు

ఆర్డినెన్సు ఆమోదించిన గవర్నర్

ఉద్యమ కెరటం
నిజం.. రక్షిత రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM



# మూసీ బాధితులకు అండగా బీజేపీ పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

సారూ.. మీరే దిక్కంటూ బోరున విలపించారు. ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నామని, తమను ఇక్కడ్నుంచి పంపించవద్దంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో డబ్బులు ఖర్చు చేసి ఇళ్లు కట్టుకున్నామని చెప్పారు. ఇలాంటి పరిస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. తమను ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. అయితే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధితులను ఓదార్చారు. ఇళ్లు కూల్చే పరిస్థితి వస్తే తానే అడ్డుగా నిలబడి కాపాడతానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్య పడొద్దని, మీ అందరికీ బీజేపీ తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. పేదలకు అండగా ఉండటం కోసమే మేము చేపట్టేబోయే భవిష్యత్తు ప్రణాళిక ఉంటుంది. ఈసారి మేము ఏదీ చెప్పి చేయం. హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని కిషన్ రెడ్డి అన్నారు. ఇళ్ల కూల్చివేతలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. ఇళ్ల కూల్చడంతో కేంద్రానికి ఏం సంబంధమో ఆయనే చెప్పాలి. ఇది రాజకీయాలు మాట్లాడే సమయం కాదు. పరస్పర రాజకీయ విమర్శలు తర్వాత చేసుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం వల్ల వేలాది మంది పేదలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడింది. పేదలకు అండగా ఉండటం



కోసం జైలుకు వెళ్లేందుకైనా సిద్ధం. మూసీ బాధితులకు బీజేపీ అండగా ఉంటుంది. ఎవరూ భయపడాల్సిన పనిలేదు. మీ కోసం మేము నిలబడతాం. రేపట్నుంచే కొత్త కార్యచరణ అమలు చేయబోతున్నాం. కాంగ్రెస్ బుల్డోజర్లకు అడ్డుగా నిలబడతాం. మీ ఆస్తులకు నష్టం జరగనివ్వం'అని హామీ ఇచ్చారు.





# నా విడాకులు వ్యక్తిగత విషయం

**ఊహాగానాలు చేయడం మానుకోవాలి**

**కొండా సురేఖ వ్యాఖ్యలపై స్పందించిన సమంత**

**సాటి మనుషుల వ్యక్తిగత విషయాలని గౌరవించండి : నాగచైతన్య**

**హైదరాబాద్, అక్టోబర్ 2 :** మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై సమంత స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. "నా విడాకులు వ్యక్తిగత విషయం. దాని గురించి ఊహాగానాలు చేయడం మానుకోవాలని అభ్యర్థిస్తున్నా. మహిళగా ఉండటానికి, బయటకు వచ్చి నిలబడి పోరాడటానికి చాలా ధైర్యం, బలం కావాలి. కొండా సురేఖ గారు.. ఈ ప్రయాణం నన్ను మార్చినందుకు గర్వపడుతున్నా. దయచేసి చిన్న చూపు చూడకండి. ఓ మంత్రిగా మీ మాటలకు విలువ ఉందని మీరు గ్రహించారని ఆశిస్తున్నాను. వ్యక్తుల వ్యక్తిగత విషయాల పట్ల మాట్లాడేటప్పుడు బాధ్యతగా, గౌరవంగా ఉండాలని నేను వేడుకుంటున్నా. నా విడాకులు పరస్పర అంగీకారం, సామరస్యపూర్వకంగా జరిగాయి. ఎటువంటి రాజకీయ ప్రమేయం లేదు. దయచేసి నా పేరును రాజకీయాలకు దూరంగా ఉంచగలరా? నేను ఎప్పుడూ రాజకీయాలకు అతీతంగా ఉంటాను. అలాగే ఉండాలని కోరుకుంటున్నా" అని పేర్కొన్నారు సామ్. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలను నాగచైతన్య ఖండించారు. ఈ మేరకు తన తండ్రి నాగార్జున చేసిన ట్వీట్‌ను రీట్వీట్ చేశారు. "గౌరవనీయ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ వ్యాఖ్యలని తీవ్రంగా ఖండిస్తున్నాను. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలని, మీ ప్రత్యర్థులని విమర్శించేందుకు వాడుకోకండి. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలని గౌరవించండి. బాధ్యత కలిగిన పదవిలో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిందిగా ఎక్స్ వేదికగా కోరారు.

# మంత్రి సురేఖ బేషరతుగా క్షమాపణలు చెప్పాలి

**బిఆర్ఎస్ నేత హరీష్ రావు డిమాండ్**

**సురేఖ వ్యాఖ్యలపై మండిపడ్డ నటి హేమ**



**హైదరాబాద్, అక్టోబర్ 2 :** మంత్రి కొండా సురేఖ బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. 'ఎక్స్' వేదికగా స్పందించిన ఆయన.. కొండా సురేఖ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్టు పేర్కొన్నారు. ఆమె బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయ వాదనల్లో పసలేకే వ్యక్తిగత దూషణలకు దిగుతారన్న మార్గరెట్ థాచర్ కోట్‌ను పోస్టుతో జతపరిచారు. బాధ్యతగల మంత్రిగా దిగజారి మాట్లాడడం మంచిది కాదు. కొండా సురేఖపై జరిగిన ట్రోలింగ్‌ను ఒక మహిళగా ఖండించాం. కానీ, ఇవాళ సినీ పరిశ్రమలో ఉన్న మహిళలపై చేసిన వ్యాఖ్యలు తీవ్రమైనవి. ఒక మహిళగా మరో మహిళను కించపరిచేలా మాట్లాడడం బాధాకరం. తనపై ఎవరో ట్రోల్ చేస్తే కేటీఆర్‌కు ఆపాదించడం, వ్యక్తిగతంగా దూషించడం సరైంది కాదు. సీఎం రేవంత్ రెడ్డి మమ్మల్ని కామెంట్ చేసినప్పుడు తాము మహిళలమన్న విషయాన్ని కొండా సురేఖ మరిచారా అని ప్రశ్నించారు. మంత్రి కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు మానుకోవాలి. లేదంటే పరువునష్టం దావా వేస్తాం. భారాసకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే కేటీఆర్‌పై సురేఖ ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. మహిళా మంత్రులను అడ్డం పెట్టుకొని సీఎం రేవంత్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారు. సినీ పరిశ్రమను కించపరిచే విధంగా కొండా సురేఖ మాట్లాడారని ఘాటుగా స్పందించారు. కొండా సురేఖ వ్యాఖ్యల పట్ల మహిళగా సిగ్గుపడుతున్నా. రాష్ట్ర మంత్రి అన్న స్థాయిని మర్చిపోయి ఆమె మాట్లాడుతున్నారు. వారి నోళ్లను యాసిడ్‌తో శుభ్రం చేయాలి. కేటీఆర్ గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోం. హైడ్రాతో పడిపోతున్న కాంగ్రెస్ గ్రాఫ్‌ను కాపాడుకోవడం కోసమే కొండా సురేఖ, సీతక్కతో మాట్లాడిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై రాజకీయ ఆరోపణలు గుప్పిస్తూ.. అక్కినేని కుటుంబాన్ని ప్రస్తావిస్తూ మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. అటు రాజకీయ వర్గాల్లో, ఇటు సినీ పరిశ్రమలో చర్చనీయాంశమయ్యాయి. మంత్రి వ్యాఖ్యలను ఇప్పటికే హీరో నాగార్జునతో పాటు ప్రకాశ్ రాజ్ ఖండించగా.. తాజాగా నటి హేమ కూడా స్పందించింది. మిగతా రంగాల్లో పనిచేసే ఆడవారికి ఎలా అయితే గౌరవం ఇస్తున్నారో.. సినిమా రంగంలో ఉన్న ఆడవారికి కూడా గౌరవం ఇవ్వాలని ఆమె అన్నారు. సినిమా రంగంలో ఉన్న ఆడవారికి కూడా ఆత్మగౌరవం ఉంటుందని వ్యాఖ్యానించారు. సినిమా పరిశ్రమలోని మహిళలకు కూడా గౌరవం ఇవ్వాలని అన్నారు. ఈ మేరకు మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై ఆమె స్పందించారు.

## ఇంద్రకీలాద్రిపై నేటి నుంచి శరన్నవరాత్రి

**విజయవాడ, అక్టోబర్ 2 :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన విజయవాడ ఇంద్రకీలాద్రిపై గురువారం నుంచి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలకు సుమారు 13 లక్షల నుంచి 15 లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుంటారని అధికారులు భావిస్తున్నారు. ఉదయం 9 గంటల నుంచి దర్శనాలు ప్రారంభమవుతాయని ఈవో రామారావు తెలిపారు. ఈసారి ఉత్సవాల్లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన వెల్లడించారు. లేజర్ షో, కృష్ణమ్మ హారతులు 12న తెప్పోత్సవం, పూర్ణాహుతితో నవరాత్రులు ముగుస్తాయని పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని గురువారం నుంచి అంతరాలయం దర్శనాలు ఉండవని అన్నారు. ఉత్సవాల నిర్వహణ విషయంలో గతేడాది లోపాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే క్యూలైన్లు, స్నానఘాట్‌లు, పార్కింగ్ తదితర ఏర్పాట్లను పూర్తి చేశారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులను ఎక్కడికక్కడ అప్రమత్తం చేసేందుకు ప్రతిచోటా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు.

# న్యూఢిల్లీలో డ్రగ్స్ కలకలం

**ఏకంగా 560 కేజీలకు పైగా డ్రగ్స్ స్వాధీనం**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 :** దేశ రాజధాని న్యూఢిల్లీలో డ్రగ్స్ కలకలం రేపాయి. దేశ చరిత్రలో అతిపెద్ద డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టు చేశారు ఢిల్లీ పోలీసులు. ఢిల్లీలో సోదాలు నిర్వహించిన పోలీసులు ఏకంగా 560 కేజీలకు పైగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. నలుగురు నిందితులను అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న కొకైన్ విలువ దాదాపు రూ.2000 కోట్లకు పైగా ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేశారు. డ్రగ్స్ మహమ్మారిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపుతున్నాయి. గంజాయి, కొకైన్, హెరాయిన్ లాంటి మత్తు పదార్థాలకు యువత బానిసలు కాకుండా చూడటంలో భాగంగా ఢిల్లీ పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఢిల్లీ పోలీసులు బుధవారం అతిపెద్ద డ్రగ్స్ రాకెట్ ఆట కట్టించారు. ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ 2,000 కోట్ల విలువైన 560 కేజీల కొకైన్‌ను స్వాధీనం చేసుకుందని పోలీసులు వెల్లడించారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని అంతర్జాతీయ డ్రగ్స్ రాకెట్ లింకులపై ఆరా తీస్తున్నారు. గత కొన్నేళ్లలో రిపోర్టులు పరిశీలిస్తే కాలేజీ విద్యార్థులు, యువత డ్రగ్స్ కు బానిస అవుతున్నారు. తెలిసి తెలియని వయసులో డబ్బు ఆశ చూపడంతో యువత మత్తు పదార్థాల బారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారు.

# మా ఆయన చాలా మంచోడు

**ఫిల్మ్ ఛాంబర్ ముందు హాజరైన సుమలత**

**జానీ మాస్టర్‌పై ఆరోపణలకు వివరణ**



**హైదరాబాద్, అక్టోబర్ 2 :** అసిస్టెంట్ మహిళా కొరియో గ్రాఫర్‌పై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కేసులో సతీమణి సుమలత ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ముందు హాజరయ్యారు. ఇటీవల జానీ మాస్టర్‌పై ఆరోపణలు చేసిన మహిళపై ఫిల్మ్ ఛాంబర్‌లో సుమలత ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఫిర్యాదు నేపథ్యంలో సుమలత నుంచి ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వివరణ కోరింది. దీంతో వివరణ ఇచ్చేందుకు బుధవారం ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ ముందు సుమలత హాజరయ్యారు. ఈ సందర్భంగా జానీ మాస్టర్‌పై మహిళా కొరియోగ్రాఫర్ చేస్తున్న ఆరోపణలను సుమలత ఖండించారు. మహిళా కొరియోగ్రాఫర్‌కు సంబంధించిన అన్ని ఆధారాలను ఫిల్మ్ ఛాంబర్ కమిటీకి జానీ మాస్టర్ భార్య అందించారు. తన భర్త జానీపై లేనిపోనీ ఆరోపణలు చేసిన మహిళా కొరియోగ్రాఫర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. సుమలత దగ్గర నుంచి ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ సభ్యులు వివరాలు సేకరిస్తున్నారు. మరోవైపు జానీ మాస్టర్ బెయిల్ పిటిషన్‌పై రంగారెడ్డి కోర్టులో వాదనలు ముగిశాయి. గురువారం జానీ మాస్టర్ బెయిల్ పిటిషన్‌పై రంగారెడ్డి కోర్టు తీర్పును వెల్లడించనుంది. కాగా.. కొరియోగ్రాఫర్‌గా పని చేయడం కోసం తన భర్తను ట్రాప్ చేసి ప్రేమ పేరుతో పేధింపులకు గురి చేసిందని ఇటీవల ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు సుమలత తెలిపింది. 'ఐదు సంవత్సరాలుగా నరకం అంటే ఏంటో నాకు చూపించిం ది. నేను ఆత్మహత్యా యత్నం చేసుకునే వరకు తీసుకెళ్లిం ది. నాకు అమ్మ వద్దు నాన్న వద్దు నువ్వు పెళ్లి చేసుకో అంటూ జానీ మాస్టర్‌పై తీవ్ర ఒత్తిడికి గురిచేసింది. నా భర్త జానీ మాస్టర్‌ను ఇంటికి రాకుండా అడ్డుకునేది. కేవలం 2 నుంచి 3 గంటలు మాత్రమే ఇంటికి పంపేది. బాధితురాలు ఇంటికి వెళ్లి జానీ మాస్టర్‌ను నువ్వు ఇష్టపడితే... ఆయన జీవితం నుంచి నేను వెళ్ళిపోతాను అని చెప్పాను. బాధితురాలు మాత్రం మాస్టర్ నాకు అన్నయ్య లాంటివాడు మీరు నాకు వదిన అంటూ నమ్మించింది. నా భర్తతో కాకుండా చాలామంది మగవా ళ్ళతో బాధితురాలు అక్రమ సంబంధం ఉంది. ఇవన్నీ తెలుసుకున్న జానీ మాస్టర్ అమ్మాయిని దూరం పెట్టాడు. దీంతో కక్ష కట్టి తన పైన లైంగిక దాడి చేశాడు అంటూ అక్రమ కేసు పెట్టింది. పేరున్న డబ్బున్న మగవారిని టార్గెట్ చేసి ఇలా వేధింపులకు గురిచేస్తుంది. బాధితురా లతో పాటు అమ్మాయి తల్లి కూడా ఇబ్బందులకు గురి చేసింది. ఆమె పెట్టిన అక్రమ కేసు ఆరోపణలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. నాకు నా పిల్లలకు ఏం జరిగినా తల్లి కూతుళ్ళదే బాధ్యత. నాకు నా పిల్లలకు న్యాయం చేయాలని కమిటీని కోరుకుంటున్నాను' అంటూ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్‌కు సుమలత ఫిర్యాదు చేసింది.

# తెలంగాణలో క్రీడలకు పెద్దపీట

**సాట్ చైర్మన్ శివసేనారెడ్డి వెల్లడి**

**హైదరాబాద్, అక్టోబర్ 2 :** గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని తెలంగాణ ప్రభుత్వం సిద్ధం అయ్యిందని.. గ్రామీణ స్థాయి నుంచి సీఎం కప్ ను ఏర్పాటు చేస్తున్నట్లు సాట్ చైర్మన్ శివసేనారెడ్డి అన్నారు. ఎల్బీ స్టేడియంలో గురువారం సాయంత్రం4గంటలకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా క్రీడా జ్యోతిని ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలోని ప్లలెల్లో ఈ సీఎం కప్ ఉండబోతుంది. ఈనెల 21నుంచి ప్రతి గ్రామంలో గ్రామస్థాయి సీఎం కప్ పోటీలు ప్రారంభమవుతాయి. 6 అథ్లెటిక్స్, కోకో, వాలీబాల్, ఏర్పాటు చేశాం. 21నుంచి 24 వరకు గ్రామీణ స్థాయి పోటీలు నిర్వహిస్తాం. 24 నుంచి 30 వరకు మండల స్థాయి పోటీలు ఉంటాయి. నవంబర్8 నుంచి 13 వరకు జిల్లా స్థాయి పోటీలు ఉంటాయి. 28నవంబర్ డిసెంబర్ 5వరకు రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తాం. గతంలో ఎన్నడూ లేని విధంగా క్రీడాపోటీలు ఏర్పాటు చేస్తున్నాం. రాజకీయాలకు తావులేకుండా క్రీడాపోటీలు జరుపుతాం. సీఎం రేవంత్ రెడ్డి సూచనలతో ముందుకెళ్తున్నాం.. అని సాట్ ఛైర్మన్ తెలిపారు. పల్లెల్లో యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని సాట్ ఛైర్మన్ శివసేనారెడ్డి సూచించారు. 'గ్రామీణ క్రీడాకారుల కోసం యజ్ఞం లాగా సీఎం కప్ ఉండనుంది. రెండు నెలల్లో ఆటల పండుగ సంబరం.. 21నుంచి ప్రతి గ్రామంలో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు ప్రారంభిస్తారు.. జిల్లా లెవెల్ లో కలెక్టర్ అధ్యక్షతన ప్రారంభిస్తారు..10ఏండ్లు క్రీడాకారులు నిరుత్సాహంతో ఉన్నారు.. ఇప్పుడు ప్రోత్సహిస్తున్నాం.. ప్రభుత్వం వచ్చి 8నెలలు అవుతుంది.. క్రీడాస్ఫూర్తితో ముందుకెళ్తున్నాం..రూ.361కోట్లు స్పోర్ట్స్ అథారిటీ కి నిధులు కేటాయించారు.. గ్రామీణ స్థాయి యువత చెడు అలవాట్లకు లోనవుతున్నారు.



# ప్రపంచ పర్యాటక క్షేత్రంగా అవధూత దత్తపీఠం

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్ష**

**హైదరాబాద్, అక్టోబర్ 2 :** అవధూత దత్తపీఠం ప్రపంచ పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చెందాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. హైదరాబాద్ దుండిగల్‌లోని అవధూత దత్తపీఠంలో దత్తమండపం ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం మాట్లాడారు. 'గతంలో ఇదే ప్రాంతానికి పార్లమెంట్ సభ్యుడిగా ప్రాతినిథ్యం వహించా. ఇక్కడి నుంచే రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం కలిగింది. ఈ ఆశ్రమం పెద్ద ఎత్తున అభివృద్ధి చెంది ప్రపంచ పర్యాటక క్షేత్రంగా మారి ప్రజలందరికీ ఉపయోగపడాలని ఆకాంక్షిస్తున్నా. మైసూర్‌లో నిర్వహించాల్సిన కార్యక్రమం దుండిగల్‌లో జరిపించడం స్వామివారు తీసుకొన్న గొప్ప నిర్ణయం. ఈ నిర్ణయం ప్రజలందరికీ ప్రయోజనకారిగా ఉండాలని భావిస్తున్నా' అని సీఎం అన్నారు. దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామిజీ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# యాదాద్రి గోపురం స్వర్ణ తాపడం

**త్వరలోనే పనులకు శ్రీకారం**

**యాదగిరిగుట్ట, అక్టోబర్ 2 :** యాదాద్రి ఆలయ విమాన గోపుర స్వర్ణమయ ఆకృతిని అధికారులు తాజాగా ఖరారు చేసినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. యాదాద్రి స్వర్ణతాపడం పనులపై సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఇటీవలే మంత్రి కొండా సురేఖ సమీక్ష నిర్వహించారు. ఆకృతి ఖరారుతో త్వరలోనే పనులు మొదలు కానున్నాయి. తొలుత స్వర్ణతాపడాన్ని 127 కిలోల బంగారంతో చేయాలని నిర్ణయించినా వివిధ కారణాలతో దాన్ని 65 కిలోలకు తగ్గించారు. విరాళాల ద్వారా ఇప్పటివరకు 11 కిలోల బంగారం, రూ.20 కోట్ల నగదు సమకూరినట్లు సమాచారం. బంగారు తాపడంపై గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిర్ణయం తీసుకున్నారు. పలువురు బంగారాన్ని విరాళంగా అందచేశారు. దీంతో ఆ మేరకు పనులు కొనసాగించాలని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిర్ణయించింది. పూర్తి వివరాలు ఒకట్రెండు రోజుల్లో వెల్లడవుతాయని దేవస్థానం అధికారులు తెలిపారు.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY
గురువారం
3 అక్టోబర్ 2024


# మహాత్మా గాంధీ చూపిన బాటలో నడుద్దాం

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ ప్రతినిధి:**

▪ **జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



దేశానికి స్వాతంత్రం సాధించడంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గాన్ని మనమందరం అనుసరిద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రం లోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా అధికారులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహాత్మా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ చూపిన అహింస, శాంతియుత మార్గంలో పోరాడి స్వాతంత్రం సాధించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో శాంతియుత మార్గాన్ని అనుసరించి అనేక పోరాటాలు చేశారని, దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ఎందరో నాయకులకు మహాత్మా గాంధీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఇలాంటి మహనీయుల చరిత్ర, త్యాగాలను భావితరాల వారికి అందించి వారు చూపిన మార్గాన్ని అనుసరించి దేశ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## గాంధీజీ కలల సహకారానికి కృషి చేద్దాం : రాజర్శి షా

**ఉద్యమ కెరటం , ఆదిలాబాద్ ప్రతినిధి:**

మహాత్మా గాంధీజీ కన్న కలల సహకారానికి కృషి చేద్దాం అని జిల్లా కలెక్టర్ రాజర్శి షా అన్నారు. జాతి పిత మహాత్మాగాంధీ 155వ జయంతి పురస్కరించుకొని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గాంధీజీ చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత జాతిపిత మహాత్మా గాంధీ చూపిన శాంతి సామరస్యం ద్వారా ప్రతీ సమస్యను పరిష్కరించుకోవచ్చని, ముఖ్యంగా ఏడు సూత్రాలను అందరు తప్పకుండా పాటించాలని అన్నారు.గాంధీజీ అహింస మార్గంతోనే స్వాతంత్రం సిద్దించిందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చెరువవ్వాలని, ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని సత్యం, అహింస మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.పట్టణంలో, గ్రామాలలో స్వచ్ఛత పరిసరాల పరిశుభ్రత పాటించాలని, మొక్కలు విరివిగా నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. గాంధీజీ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారని వారి సేవ లను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి , ఆర్డీఓ వినోద్ కుమార్, జిల్లా పౌర సంబంధాల అధికారిణి తిరుమల , కలెక్టరేట్ ఏఓ రామిరెడ్డి, తహసిల్దార్ లు, సూపరింటెంట్,రెవెన్యు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## గడువులోగా ఏకరూప దుస్తులు అందజేయాలి



**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :**

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్శి షా**


గడువులోగ విద్యార్థులకు ఏకరూప దుస్తులను అందజేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో ఏక రూప దుస్తుల స్టిచింగ్ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శక్తి కుట్టు కేంద్రాల ద్వారా ఆయా పాఠశాలలకు సంబంధించిన ఏకరూప దుస్తుల స్టిచింగ్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, బీసీ, ఎస్సీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఏక రూప దుస్తులు ఒక జత ఈ నెల 14 వ తేది లోగా అందజేయాలని సూచించారు. ఆయా శాఖలకు చేరుకున్న బట్టలను విద్యార్థుల వారీగా కొలతలు తీసుకుని, మహిళా శక్తి కుట్టు కేంద్రాలకు దుస్తులు కుట్టుటకు అప్పగించాలని డిఆర్డిఓ పీడీ మేప్మా ను ఆదేశించారు.బేల, జైనథ్, నర్సాపూర్, భట్టి సావర్ గాం, పాఠశాల కి సంబంధించి ఒక జత అక్టోబర్ 14 లోపు ఏకరూప దుస్తులు అందించాలని మిగితా 2, 3 జతల ఏకరూప దుస్తులు అక్టోబర్ 25 లోగా అందించాలని తెలిపారు. గడువులోగా పూర్తి కావాలని నిర్లక్ష్యం వహించకుండా సకాలం లో పూర్తి చేసి విద్యార్థులకు అందించాలని తెలిపారు.ఈ సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

## నేటి యువత మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఉద్యమ కెరటం , ఉట్నూర్ :**

అహింసాయుత మార్గాన్ని అనుసరించి దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చి పెట్టిన మహనీయుడు మహాత్మా గాంధీ అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ఏకతాటిపై తెచ్చి ఆంగ్లేయుల పాలనను అంత మొందించడంలో గాంధీజీ కీలక పాత్ర



పోషించారని,ఆయన చేసిన పోరాటాల వల్లె దేశానికి స్వాతంత్రం వచ్చిందని తెలిపారు. హింసకుతావు లేకుండా మహాత్మా గాంధీ చేసిన పోరాటం భవిష్యత్తు తరాలకు స్పూర్తినిస్తుందని అన్నారు. నేటి యువత ఆ మహనీయుడిని ఆదర్శంగా తీసుకొని,ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పైలెట్ సర్వేను

## పకడ్బందీగా నిర్వహించాలి



**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ ప్రతినిధి:**

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీ పైలెట్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సర్వే బృందాల ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. పైలట్ గా ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలో గల 10వ వార్డు, తెరమేరి మండలంలోని ధనోర గ్రామపంచా యతీ, సిర్పూర్ నియోజకవర్గంలోని కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలో గల 14వ వార్డు, సిర్పూర్-టి మండలంలోని వెంకట్రావుపేట గ్రామ పంచాయతీలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 3వ తేదీ నుండి 7వ తేదీ వరకు సర్వే పూర్తి చేయాలని, మున్సిపాలిటీలో కమిషనర్, తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బృంద నాయకులుగా, గ్రామపంచాయతీలో తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బృంద నాయకులుగా వ్యవహరిస్తారని తెలిపారు. పి డి. ఎఫ్. డాటా లో సర్వే నిర్వహించాలని, జాబితాలో ఉన్న పేర్లు, చరవాణి నెంబర్ సరిగా ఉన్నాయా అనే విషయాన్ని సరి చూసుకోవాలని, మరణించిన వారు, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి పేర్లు నిబంధనల ప్రకారం తొలగించాలని తెలిపారు. నూతనంగా వచ్చిన వారి పేర్లు నమోదు చేయాలని, ఉమ్మడి కుటుంబంలో పెళ్లి అయిన వారు ఉంటే వేరువేరుగా నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వం అందించనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు వివిధ సంక్షేమ పథకాలకు ఉపయోగపడుతుందని, ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా సర్వే చేపట్టాలని తెలిపారు. అనంతరం సర్వే విధానాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్షను నిర్మూలించడమే కెవిపిఎస్ లక్ష్యం



**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్:**

**కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్**

కుల వివక్షను నిర్మూలించడమే కెవిపిఎస్ లక్ష్యంమని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ అన్నారు. బుధవారం కేవీపీఎస్ 26వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల కార్యాలయంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్యాల సాధన కోసం అంటరానితనం కుల వివక్ష కు వ్యతిరేకంగా ఒక చారిత్రక వసరంగా కేవీపీస్ ఏర్పడిందన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ ఏర్పాటు కోసం దశలవారీగా పోరాటాలు నిర్వహించి, జస్టిస్ పున్నయ్య కమిషన్ సాధించిన ఘన చరిత్ర కెవిపిఎస్ సంఘానికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో కేవిపిస్ జిల్లా నాయకులు ప్రసాద్, రామయ్య సిఐటియు జిల్లా అధ్యక్షులు రాజేందర్ , డివైఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టికనంద్ , కార్తీక్ నాయకులు తిరుపతి , మనోహర్ , నిఖిల్ , శ్రావణి, శ్రీకాంత్ , రాజు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే

## గాంధీజీకి మనమిచ్చే నిజమైన నివాళి



**ఉద్యమ కెరటం, కాగజ్ నగర్ టౌన్ :**

**ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే గాంధీజీకి మనమిచ్చే నిజమైన నివాళి అని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. బుధవారం పట్టణంలోని గాంధీ పార్కులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే హాజరై గాంధీజీ విగ్రహానికి పూలమాలు నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తీసేసి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టడం సరైనది కాదని,తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరే కొనసాగించాలని కొత్తగా ఏర్పడే స్కిల్ యూనివర్సిటీ తదితర యూనివర్సిటీలలో ఒక యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టవచ్చని ప్రభుత్వానికి సూచించారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ను కలిసి వారికి ఈ విషయం తెలియజేస్తామని అన్నారు. అంతకముందు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన రాచకొండ గిరీష్ గాంధీజీ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. భాజ పా జిల్లా అధ్యక్షులు డా.కొత్తపల్లి శ్రీని వాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, సిర్పూర్ అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీర భద్ర చారి, పట్టణ అధ్యక్షులు సిందం శ్రీని వాస్, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు వలుపదాసు శ్రీదేవి, ఈర్ల విశ్వేశ్వర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండ తిరుపతి, అశోక్ ఆర్య, ధోతుల శ్రీనివాస్, బూరం రాజు, అశోక్, రమేష్, సంతోష్ ఠాకూర్, రాణి, అర్జున్, అనిల్, సౌరబ్ ధాత్రక్ తదితరులు పాల్గొన్నారు.




## గాంధీజీ సిద్ధాంతాలే నేటి యువతకి మార్గదర్శకాలు

▪ **జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్:**

గాంధీజీ సిద్ధాంతాలే నేటి యువతకి మార్గదర్శకాలు అని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత జాతిపిత మహాత్మా గాంధీ గారు చూపినటువంటి అహింస శాంతియుత మార్గాల ద్వారానే విజయాలను సాధించవచ్చని తెలిపారు. ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన చరిత్రలో కీలక పాత్ర పోషించారన్నారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధమని అన్నారు. గత చరిత్రలో చూసుకుంటే శాంతి, అహింసా యుత మార్గం ద్వారా చేసిన పోరాటాల ద్వారానే భారత స్వాతంత్రం కానీ, తెలంగాణ రాష్ట్రం సాధించడం జరిగిందని తెలిపా. ఏ ప్రాంతంలో అయితే శాంతి, అహింస ప్రభరిల్లుతాయో అక్కడే అభివృద్ధి సాధ్యపడుతుందని, ప్రతి ఒక్కరూ గాంధీజీ చూపించిన శాంతి మార్గంలో ఉన్నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు సతీష్, పెద్దయ్య, అంజన్న, మార్కండేయ , హరినాథ్, జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షులు ఎం విజయ శంకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల పై కేసు నమోదు

**ఉద్యమ కెరటం, నేరడిగొండ:** మండలంలోని కుమారి గ్రామ శివారులో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న ఎస్సై ఎల్. శ్రీకాంత్ బుధవారం సిబ్బందితో కలసి వెళ్లి పేకాట రాయుళ్ళను అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి రూపాయలు 5850 నగదు స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు ఎడుగురి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## పైలెట్ ప్రాజెక్టును సమర్ధవంతంగా చేపట్టాలి

▪ **క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయాలి**
▪ **జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఉద్యమ కెరటం, ఆదిలాబాద్ :** ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డు ఇవ్వాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక అర్బన్ వార్డు, గ్రామ పంచాయతీని పైలెట్ ప్రాజెక్ట్ గా సర్వే బృందాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన బృందాలు క్షేత్ర స్థాయి లో సర్వేను రేపటి నుండి ప్రారంభించాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు డిజిటల్ కార్డు కు సంబంధించి పైలట్ ప్రాజెక్ట్ క్రింద వార్డు, గ్రామ పంచాయతీలలో పూర్తి స్థాయిలో కుటుంబ డిజిటల్ కార్డుకు సంబంధించిన పరిశీలన మొత్తం పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లా వ్యాప్తంగా ఈ అంశాన్ని అదనపు కలెక్టర్, ఆర్ డి ఓ లు సమన్వయము తో పర్యవేక్షించాలని అన్నారు. ప్రజలు అందుబాటులో ఉండే సమయంలో సర్వే కు వెళ్ళే విధంగా ప్లాన్ చేసుకోవాలని తెలిపారు. కుటుంబ సర్వే అంగన్వాడి టీచర్లకు తెలిసి ఉంటుందని ,వారి సహకారం తీసుకోవాలని, కుటుంబ ఫోటో మొబైల్ ఫోన్ లో తీసుకోవాలని, ఫార్మాట్ లో ఇచ్చిన ప్రకారం డేటా లో పూర్తి వివరాలు ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ నెల 3వ తేదీ నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పైలట్ ప్రాజెక్టు కింద మున్సిపాలిటీ, గ్రామ పంచాయితీ గ్రామంలో కుటుంబాల వివరాలు ఇంటింటికీ తిరిగి సేకరించాలని, దీనికి సంబంధించి తహసిల్దార్, ఎంపీడీఓ , ఎంపీవో ,మున్సిపల్ అధికారులను టీం అధికారులుగా వీరితో పాటు ఇద్దరు సిబ్బందిని నియమించడం జరిగిందనీ ఆన్నారు. అర్బన్ నియోజకవర్గాలైతే రెండు వార్డులు/డివిజన్లను ఎంపిక చేయాలని సూచించారు. ఇంటింటి పరిశీలన చేపట్టి, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించాలని, ఈ నెల 8 వ తేదీ నాటికి సర్వేను పూర్తి చేయాలని అన్నారు. 9 న స్క్రూటినీ జరిపి, 10 వ తేదీన సర్వేకు సంబంధించిన అన్ని అంశాలతో సమగ్ర నివేదిక పంపించాలని ఏ ఒక్క కుటుంబం సైతం తప్పిపోకుండా సర్వేను పకడ్బందీగా ఆర్డీఓ/జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందనీ అన్నారు. గడువు లోపు పైలెట్ సర్వేను పూర్తి చేయించాలని అన్నారు. ఆయా ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందేందుకు సామాన్య ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పేద, ధనిక అనే తేడా లేకుండా అందరికీ డిజిటల్ కార్డులను జారీ చేయనున్నందున ఇంటింటి పరిశీలనను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

## అదుపుతప్పి బోల్తాపడ్డ టిప్పర్

▪ **డ్రైవర్ కు గాయాలు.. పరామర్శించిన నాయకులు**



**ఉద్యమ కెరటం, రెబ్బెన:** మండలంలోని ఖైరుగుడా ఓపెన్ కాస్ట్ లో మట్టిని తరలిస్తుండగా టిటిసి ట్రాన్స్ పోర్ట్ టిప్పర్ అదుపు తప్పి ప్రమాదవశాత్తు బోల్తాపడింది . దీంతో డ్రైవర్ మహేష్ కు గాయాలు అయ్యాయి. డ్రైవర్ ను గోలేటి డిస్పెన్సరీ కి తరలించిన విషయం తెలుసుకున్న ఏఐటీయూసీ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు బోగే ఉపేందర్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్, ఏఐటీయూసీ నాయకులు సాగర్ గౌడ్,కార్మికుని పరామర్శించి వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిగిందని అన్నారు. కార్మికునికి మెరుగైన వైద్యం కల్పించాలని డిమాండ్ చేశారు.డ్రైవర్ ను చికిత్స నిమిత్తం బెల్లంపల్లి ఆసుపత్రికి తరలించారు.

ఉద్యమ కెరటం
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM

గురువారం
3 అక్టోబర్ 2024



భారతదేశ జాతిపిత, మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అదిలాబాద్ , కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్లలో వివిధ జిల్లాల కలెక్టర్ లు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల, స్వచ్ఛంద సంస్థల, యువకుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలుచోట్ల సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టారు. బాపూజీ ఆశయాల సాధన కోసం తమఅందరం కలిసికట్టుగా కృషి చేయాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.
- ఉద్యమ కెరటం, అదిలాబాద్ ఉమ్మడి జిల్లా నెట్ వర్క్ :

# ఘనంగా జాతిపిత గాంధీజీ జయంతి

**ఆసిఫాబాద్ లో ..**

ఆసిఫాబాద్ కేంద్రంలోని గాంధీ చౌక్ లో బిజెపి జిల్లా ఉపాధ్య క్షుడు విశాల్ కాంద్రే ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర రాజుర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అద్వకేట్ సంజయ్ యాదవ రావు దోటే, నీలేష్ తాజని, శ్రీనివాస్ పాల్గొన్నారు.గాంధీ జయంతి సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు తయారు చేసిన సీడ్ బాల్స్ ని రహదారికి ఇరువైపులా నాటారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు కొలిపాక శంకర్ , ప్రధాన కార్యదర్శి తాటిపల్లి ఆదిత్య , వాసవి క్లబ్ మెంబర్లు గంధం శ్రీనివాస్, గుండా ప్రమోద్, ఎక్కిరాల శ్రీనివాస్, ఎక్కిరాల శంకర్ ,కొలిపాక వేణుగోపాల్, కొలిపాక రవీందర్, గుండా వినేష్, రావుల శంకర్, రావుల మురలీధర్, రావుల వినేష్, రావుల వెంకటేశ్వర్లు , చెట్ల ప్రశాంత్, పత్తి శ్యామ్, గుండా సంతోష్, చిలువేరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**నేరడిగొండలో..**

మాహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపిడిఓ, కార్యాలయాల తోపాటు నేరడిగొండ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాలలు, వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఇచ్చోడలో..**





ఇచ్చోడ మండలంలోని బోరిగామ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పంచాయతీ కార్యదర్శి దేవత పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అహింస సత్యాగ్రహలే ఆయుధాలుగా అఖండ భారతవనికి స్వేచ్చా స్వాతంత్రాలు ప్రసాదించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కుంట ప్రవీణ్ రెడ్డి , నోముల గంగారెడ్డి , పోసాలు , ఆశీఫ్ ఖన్, బద్దం జైపాల్ రెడ్డి , డోళ్ళ ప్రదీప్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

**ఉట్నూర్ లో..**

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ మాజీ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్, మాజీ జడ్పీటీసీ చారులత రాథోడ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటిష్ వారి దాస్య శృంకలాలను తెంచడం, భారత దేశ స్వాతంత్ర్యం కోసం అహింసా మార్గంలో పోరాడి దేశానికి స్వేచ్ఛను ప్రసాదించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సలిముద్దీన్, ఎస్సీ ఎస్టీ మనెటరింగ్ కమిటీ కాటం రమేష్, సింగారే భారత్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ముజీప్ ఖాన్, టిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు దరణీ రాజేష్, నాయకులు సుఫియాన్ ఖాన్, భూమన్న, దావుల రమేష్, దుటా మహేందర్,కామెరి రాజు, హైమద్, అజ్జు, సోను రాథోడ్, సేక్ తాజ్, శ్రీకాంత్, రమేష్, ఆబిద్ తదితరులు పాల్గొన్నారు.

**తిర్యాణి లో ..**

తిర్యాణి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వేముల మల్లేష్, కార్యదర్శి రాజేశ్వరి మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలపై అవగాహన కలిగి ఉండాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో ఎం పి ఓ సుధాకర్ రెడ్డి ఉప సర్పంచ్ తోట లచ్చన్న కో ఆప్షన్ సభ్యులు మాసాడి రామన్న ఉపాధి హామీ మేట్లు చేనికృష్ణ నాగపూరికర్ణాకర్ అల్లాడి రామకృష్ణ పూజ రాకేష్ కారోబారి సుద్దాల తిరుపతి పరిశుద్ధ కార్మికులు గద్దల నరేష్ చిలుక రాములు రవి లింగేష్ తదితరులు పాల్గొన్నారు

**బెజ్జూర్ లో ..**

మండలం లోని తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జాతిపిత గాంధీజీ సీనియర్ అసిస్టెంట్ అచ్యుతరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గౌరీ శంకర్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు. మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గౌరీ శంకర్,ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షులు , బ్లాక్ కాంగ్రెస్ రాచకొండ శ్రీవర్ధన్, కార్యదర్శి పేదం తుకారం, మాలి సంఘం జిల్లా నాయకులు కోటీరంగి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు హకీమ్, ఆర్య వైశ్య సంఘం సభ్యులు నెరేళ్ల సంతోష్, కిరణ్, పుల్లూరి సతీష్ కుమార్, బోగ శంకరయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**కాగజ్ నగర్ టౌన్ లో**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ కాగజ్ నగర్ పట్టణం లో ని నివాసంలో బుధవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ సిడం గణపతి, మాజీ కౌన్సిలర్ షబ్బీర్ హుస్సేన్, మహేష్ గౌడ్, శంకర్,రవి పటేల్, సత్యనారాయణ గౌడ్, తాజ్, దేవాజీ, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

**గాదిగూడ లో..**

మహాత్మా గాంధీ బాటలో అందరూ నడవాల్సిన ఆవశ్యకత ఉందని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క అన్నారు. గాదిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి ఆత్రం సుగుణ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.

**మందమర్రిలో..**

మందమర్రి పట్టణంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగడి బజార్ లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు సొత్కు సుదర్శన

మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస ఆయుధంగా చేసి ఆంగ్లేయులతో అలుపెరుగని పోరాటం చేశారని ,అనేకసార్లు జైలుకు వెళ్లి దేశానికి స్వతంత్రాన్ని ఇప్పించారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నోముల ఎల్లా గౌడ్, సద్గురు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.









## బాపు ఆశయాల సాధనకు కృషి చేయాలి

- తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి



ఉద్యమ కెరటం, అదిలాబాద్ : భారతదేశ జాతిపిత మోహన్ దాస్ కరంచంద్ గాంధీ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ లోని విగ్రహానికి తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింసే ఆయుధంగా దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని,మహాత్ముల జీవితాలు దేశ ప్రజలందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమని ఆయన సేవలను కొనియాడారు .ఈ కార్యక్రమంలో మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తడిసేన వెంకట్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబురం





పూలను పూజించి .. ప్రకృతి ఆరాధించే గొప్ప పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయానికి ప్రతికైన ఈ పండుగ బుధవారం ప్రారంభమైంది. తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణాలతో పాటు గ్రామాల్లో మహిళలు తిరోక్క పూలతో బతుకమ్మలను అందంగా పెర్చారు. సాయంత్రం వేళ కూడళ్లు, ఆలయాల్లో బతుకమ్మలను ఆడి పాడారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ చిన్న పెద్ద తేడా లేకుండా ఆడి పాడారు.

ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్






## డీఎస్సీ ధ్రువపత్రాల పరిశీలన

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్ టౌన్:** డీఎస్సీ నియమాకాలకు సంబంధించిన ధృవీకరణ పత్రాల పరిశీలన బుధవారం జిల్లా కేంద్రంలోని జేడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రారంభమైంది. ఈ పరిశీలన కేంద్రాన్ని వరంగల్ ఆర్జేడి కె సత్యనారాయణ రెడ్డి, డిఇఓ యాదయ్య తో కలిసి సందర్శించారు. ధ్రువ పత్రాల పరిశీలన జరుగుతున్న తీరును సమీక్షించారు. అభ్యర్థుల ధృపత్రాల పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. నిబంధనలు మేరకు పరిశీలన పక్కాగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదట రోజు 45 మంది ఎస్జీటీ అభ్యర్థుల ధ్రువ పత్రాల పరిశీలన పూర్తయినట్లు ప్రకటించారు. ఈనెల 5 వరకు 1:3 నిష్పత్తిలో మెసేజులు వచ్చిన అభ్యర్థుల పరిశీలన జరుగుతుందని తెలిపారు.

## రోగులకు పండ్లు పంపిణీ



**ఉద్యమ కెరటం, సిర్పూర్ టీ :** మహత్మగాంధీ జయంతి, మాజీ దేశ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీ జయంతిలను పురస్కరించుకోని బిజేపి మండల నాయకుడు నేరేళ్ళ అశోక్ ఆద్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని సిర్పూర్ (టీ) సామాజిక దవఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహత్మగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆనంతరం మాట్లాడుతూ వారిద్దరు దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్సీ వైద్యురాలు అనూష, బిజేపి నాయకులు నులిగోండ మహేశ్, ఎండీ జావీద్, బండ రవి, నులిగోండ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్:**



జిల్లా కేంద్రం లోని ఎస్టి పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో యంగ్ ఉమెన్స్ కమిటీ , భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ సంధర్భంగా మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి , యంగ్ ఉమెన్ జిల్లా కన్వీనర్ చాపిడి శ్రావణి మాట్లాడుతూ దేశంలో మహిళల పై దాడులు రోజురోజులు పెరిగిపోతున్నాయని ప్రభుత్వాలు మహిళ రక్షణకే ఉన్న చట్టాలను పటిష్టంగా అమలు చేయకపోవడం కారణమని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యాచారాలపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టికనంద్, గోడిసెల కార్తీక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, సిఐటియు జిల్లా అధ్యక్షులు జె రాజేందర్, యంగ్ ఉమెన్ జిల్లా కో కన్వీనర్స్ కుందురపు మంజుల, చిట్టి, అక్షయ, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చటరీ భీం రావ్,డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు దుర్గం రాజ్ కుమార్, వడ్లూరి శ్రీకాంత్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్, జిల్లా కమిటీ సభ్యులు జాడి తిరుపతి, జిల్లా నాయకులు తిరుపతి, మనోహర్ రాజు, పూజ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొండా సురేఖ వ్యాఖ్యలపై
# వేడెక్కిన రాజకీయం

- బిఆర్ఎస్ నేత కేటీఆర్ లక్ష్యంగా విమర్శల జడి
- కేటీఆర్ తక్షణం సురేఖకు క్షమాపణలు చెప్పాలన్న జగ్గారెడ్డి
- బతుకమ్మ పండగరోజే కెటిఆర్ కుసంస్కారం బయటపడిందన్న సీతక్క



**హైదరాబాద్, అక్టోబర్ 2 :** సోషల్ మీడియాలో మంత్రి కొండా సురేఖను కించపరుస్తూ ట్రోల్ చేయడం..ఆమె కెటిఆర్ లక్ష్యంగా చేసిన విమర్శలతో ఇప్పుడు తెలంగాణ రాజకీయం వేడెక్కింది. కెటిఆర్ సినిమా వాళ్ల జీవితాల్లో నిప్పులు పోశాడని చేసిన విమర్శలకు బిఆర్ఎస్ శ్రేణులు ఘాటుగా స్పందించారు. కొండా సురేఖకకు మద్దతుగా సీతక్క, జగ్గారెడ్డిలు నిలిచారు. అయితే ఈవ్యాఖ్యలపై నటుడు ప్రకాశ్ రాజు కూడా తీవ్రంగా స్పందించారు. సినిమాలను కించపరుస్తారా అని మండిపడ్డారు. ప్రత్యర్థులను విమర్శించే క్రమంలో తమను వివాదంలోకి లాగడం తగదని నటుడు నాగార్జున అన్నారు. మొత్తంగా ఇప్పుడు పరస్పర విమర్శల పర్వం సాగుతోంది. ఈ క్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మండిప డ్డారు. హైదరాబాద్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తప్పుడు ట్రోలింగ్‌ను ఖండిస్తున్నట్లు చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌కు దండలు వేసిన ఆడవాళ్లను అలాగే చూస్తారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలు కొత్త సంస్కృతికి తెర తీస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా కొండా సురేఖకి కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. ఈ అంశంలో ఆమె తప్పు లేదన్నారు. 'కొండా సురేఖ విషయంలో పదేళ్లు ప్రభుత్వంలో ఉన్న కేసీఆర్.. పెద్దరికంగా వ్యవహారం ఉండాల్సింది. బీఆర్ఎస్.. సోషల్ మీడియాని కంట్రోల్ చేయకపోవడం తప్పు. పుండు మీద కారం చల్లినట్టు కేటీఆర్ చేశారు. అసలే మంత్రి ఫైర్ బ్రాండ్.. ముట్టుకోకుంటే ఏం అనదు. తెలిసి కూడా ఎందుకు ఆమె జోలికి ఎందుకెళ్లారు. బీఆర్ఎస్‌కు కొంచం కూడా పరిజ్ఞానం లేకపోవడం బాధాకరం. ఆ పార్టీ వాళ్ళు పదేళ్లు రాజభోగాలు అనుభవించారు కదా. ఇంకో పదేళ్ల పాటు ఓపిక పట్టు కేటీఆర్.. పరిపూర్ణత చెందిన నాయకుడిగా గుర్తింపు తెచ్చుకో. రాజకీయ పరిపూర్ణత లేని నాయకుడిగా మిగలొద్దు. కొండా సురేఖకు క్షమాపణ చెప్పు. కేటీఆర్ తప్పు చేసి డిస్టర్బ్ చేసి.. ఆమెకు అనే అవకాశం మీరే ఇచ్చారు. ఇంట్లో ఉన్న ఆమెని రెచ్చగొట్టి.. తన్నించుకుంటున్నారు. కొండా సురేఖతో కొట్లాడుడు అంత సులభం కాదు. రాహుల్ గాంధీపైనా కేటీఆర్ నిందలు వేస్తున్నారు. ఇది సరికాదు. గాంధీ కుటుంబం గురించి ప్రజలకు బాగా తెలుసు. 52 ఏండ్లు దేశాన్ని పాలించింది రాహుల్ గాంధీ కుటుంబం. వాళ్ళ ఆస్తులు ప్రభుత్వ భవనాలే. మీరు సంపాదించింది మీ నాన్న లాగే కదా. పనికి మాలిన మాటలు మాట్లాడితే ఖబర్దార్. రాహుల్ గాంధీ పై అబండాలు వేస్తే ఊరుకోం అని జగ్గారెడ్డి అన్నారు.మాజీ మంత్రి కేటీఆర్‌పై తెలంగాణ మహిళా మంత్రులు ఒకరి తరువాత ఒకరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మంత్రి సీతక్క కూడా మాజీ మంత్రిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ఆడబిడ్డల పండుగ బతుకమ్మ మొదటి రోజే మహిళా మంత్రులను కించపరిచి కేటీఆర్ తన నైజాన్ని చాటుకున్నారన్నారు. ఎంగిలిపూల బతుకమ్మ రోజే కేటీఆర్ గలీజ్ మాటలు వినాల్సి రావటం దురదృష్టమని వ్యాఖ్యలు చేశారు. మా నోళ్లను పినాయిల్‌తో కడగాలని మాట్లాడిన కుసంస్కారి కేటీఆర్. పండగల పూట మహిళ పట్ల చీప్ కామెంట్ చేసే కేటీఆర్ నోటినే యాసిడ్‌తో కడగాలి' అంటూ ధ్వజమెత్తారు. పండగల పూట మహిళలు, మహిళా మంత్రులను కించపరచడం కేటీఆర్‌కు ఫ్యాషన్ అయిపోయిందన్నారు. రాఖీ పండగ రోజు బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్సులు చేసుకోవచ్చు అని అన్నారని.. ఇప్పుడు బతుకమ్మ పండుగ మొదటి రోజు చిట్ చాట్ పేరుతో మహిళా మంత్రుల గురించి చాలా చులకనగా గా మాట్లాడారన్నారు. అదే విషయం మీడియా ముఖంగా చెప్పి ఉంటే మహిళలే బుద్ధి చెప్పేవారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా మంత్రులను పదే పదె కించపరుస్తూ తన దొర దురంకారాన్ని కేటీఆర్ చాటుకుంటున్నార న్నారు. చాటుమాటుగా నాలుగు గోడల మధ్య మాట్లాడటం కాదని.. ధైర్యముంటే బహిరంగంగా మాట్లాడాల న్నారు. 'నేనెప్పుడూ వ్యక్తిగతంగా ఎవరినీ దూషించలేదు.. దూషణలకు, బూతులకు బ్రాండ్ అంబాసిడరే మీరు. నేను మిమ్మల్ని వ్యక్తిగతంగా దూషించినట్లు ఆధారాలు చూపిస్తావా? రాజకీయాల్లో మేము ఉండకూడదన్న లక్ష్యంతోనే బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా మాపై పదేపదే అభ్యంతరకర కామెంట్స్ చేయిస్తున్నారు. కనీసం సొంత సోషల్ మీడియాను కట్టడి చేయాలన్న సభ్యత కేటీఆర్‌కు లేదు. నువ్వు ఇలానే రెచ్చిపోతే రేపు మీ కుటుంబ సభ్యులు తలదించు కోవాల్సి వస్తుంది' అంటూ మంత్రి సీతక్క హెచ్చరించారు.



## తెలంగాణకు రెండురోజుల
# వర్ష హెచ్చరిక

### హన్మకొండ జిల్లాలో పిడుగుపాటుకు ఇద్దరు మహిళల మృతి

**హైదరాబాద్, అక్టోబర్ 2 :** తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురిసేందుకు అవశాలున్నాయని తెలిపింది. గురువారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసేందుకు ఛాన్స్ ఉందని వివరించింది. ఇదిలావుంటే హనుమకొండ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. పిడుగుపడి ఇద్దరు మహిళలు మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన ఆత్మకూరు మండలం చౌల్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఇద్దరు కూలీలు ఇటకాల నిర్మల, సోలంక రమ కల్లు మండపం వద్దకు చేరుకోగానే ఒక్కసారిగా పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. నిర్మల, రమ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కొండా సురేఖ వ్యాఖ్యలపై మండిపడ్డ ప్రకాశ్ రాజ్

- మా కుటుంబాన్ని వివాదంలోకి సరికాదన్న నాగార్జున
- బాధ్యత గల పదవిలో ఉండి ఇలా మాట్లాడుతారా అన్న సబిత
- కొండా సురేఖను కోర్టుకు ఈడుస్తామన్న మహిళా నేతలు
- మంత్రుల నోళ్లను ఫినాయిల్‌తో కడగాలన్న కేటీఆర్








**హైదరాబాద్, అక్టోబర్ 2 :** తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తాజాగా చేసిన సంచలన వ్యాఖ్యలపై నటుడు ప్రకాష్ రాజ్ ఘాటుగగా స్పందించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని టార్గెట్ చేస్తూ హీరోయిన్స్ సమంత, రకుల్ ప్రీత్ సింగ్ పేర్లని ప్రస్తావించడంపై ఆయన భగ్గుమన్నారు.

మంత్రి సరైన సాక్ష్యాధారాలు లేకుండా హీరోయిన్ల పేర్లు ప్రస్తావించడంపై ఆయన 'ఎక్స్ ఖాతా ద్వారా అసహనం వ్యక్తం చేశారు. ఏంటీ సిగ్గులేని రాజకీయాలు? సినిమాల్లో నటించే ఆడవాళ్ళం టే చిన్న చూపా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు కొండా సురేఖ చేసిన షాకింగ్ కామెంట్స్, ఆమె కామెంట్స్‌పై ప్రకాశ్‌రాజ్ చేసిన ట్వీట్ వైరల్ అవుతున్నా యి. అక్కినేని కుటుంబాన్ని ప్రస్తావిస్తూ మంత్రి కొండా సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై హీరో అక్కినేని నాగార్జున స్పందించారు. కొండా సురేఖ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని ప్రకటించారు. రాజకీయాలకు దూరంగా ఉండే సినీ ప్రముఖుల జీవితాలను, మీ ప్రత్యర్థుల్ని విమర్శించేందుకు వాడుకోకండి. దయచేసి సాటి మనుషుల వ్యక్తిగత విషయాలను గౌరవించండి. బాధ్యత కలిగిన పదవిలో ఉన్న మహిళగా మీరు చేసిన వ్యాఖ్యలు, మా కుటుంబం పట్ల మీరు చేసిన ఆరోపణలు పూర్తిగా అసంబద్ధం, అబద్ధం. తక్షణమే మీ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను అని నాగార్జున అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై నిరాధర ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తీవ్రంగా స్పందించారు. బాధ్యత గల పదవిలో ఉండి బాధ్యతరహితంగా మాట్లాడడం బాధాకరమని ఆమె అన్నారు. ఎక్స్ వేదికగా స్పందించిన సబితా ఇంద్రా రెడ్డి.. మీరు చేసిన ఆరోపణ వల్ల కేటీఆర్ గారి అమ్మ, భార్య, బిడ్డ, చెల్లి బాధపడరా? వాళ్లు ఆడబిడ్డలు కారా? ఒక తోటి మహిళగా మీరు ఆలోచించినారా? బాధ్యత గల పదవిలో ఉండి బాధ్యతరహితంగా మాట్లాడటం బాధాకరమని సబిత పేర్కొన్నారు. సురేఖమ్మ, మర్యాద అనేది ఇచ్చిపుచ్చుకోవడంలో ఉంటుంది. కేటీఆర్ గురించి మీరు మాట్లాడింది ఆక్షేపణీయం. రాజకీయా ల్లో వ్యక్తిగత ఆరోపణలు చేయకూడదు, తిరిగి ఆస్కారం ఇవ్వకూడదు. వ్యవస్థలో ఉన్న లోటుపాట్ల గురించి మాట్లాడాలి.. సమాజానికి ఆదర్శంగా ఉండాలి అని కొండా సురేఖకు సబితా ఇంద్రారెడ్డి సూచించారు. మరోవైపు బిఆర్ఎస్ మహిళా నేతలు సత్యవతి రాథోడ్,మాలోత్ కవితలు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వ్యాఖ్యలపై కోర్టుకు ఈడుస్తామని హెచ్చరించారు. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు తదితర అఘాయిత్యాలపై ఏనాడూ మాట్లాడని మంత్రి కొండా సురేఖ కెటిఆర్‌పై బట్టకాల్చి మీదవేయడం దారుణమని అన్నారు. వెంటనే క్షమాపణలు చెప్పి, వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో సినీ తారల కుటుంబాలను అవమాన పరిచారని అన్నారు. హీరో నాగచైతన్య విడాకులకు కేటీఆరే కారణమని మంత్రి కొండా సురేఖ చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ పార్టీ నేత వై సతీశ్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. విడాకులకు కేటీఆర్ కారణమని.. సమంత చెప్పిందా..? నాగచైతన్య చెప్పిందా నీకు..? అని కొండా సురేఖను వైఎస్సార్ సూటిగా ప్రశ్నించారు. మొన్న ఎడ్చిన ఏడ్పు ఈ చిల్లర మాటలు మాట్లాడేటప్పుడు గుర్తు రాలేదా? అని వైఎస్సార్ అడిగారు. ఒక స్త్రీ ని చూస్తే అమ్మ అని అనేలా ఉండాలి కానీ నీ అమ్మ అని అనేలా ఉండకూడదని చెప్పారు. మూసీ ప్రక్షాళన కాదు ముందు మీ నోర్లు ప్రక్షాళన చేసుకోవాలి. నేను ఆడదాన్ని ఏడవొచ్చు, తిట్టొచ్చు, ఏదైనా చేయొచ్చు అనుకుంటే చూస్తూ ఊరుకోరు. మీడియా నన్ను మర్చిపోయింది.. వార్తల్లో ఉండాలి అని ఈ డ్రామాలు చేస్తున్నట్టుంది. మీకున్న పదవి వాడుకొని మంచి పనులు చేసి అటు మీడియాని ఇటు ప్రజలను మెప్పించుకోండి అని వైఎస్సార్ విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే మంత్రి కొండా సురేఖ దొంగ ఏడుపులు.. పెడబొబ్బలు దేనికి..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ తరపున ఆమెపై ఎవరు మాట్లాడలేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్ చాట్ చేశారు. ఇదే సోషల్ మీడియాలో మాపైన ట్రోలింగ్ పేరుతో దాడి జరగడం లేదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. కొండా సురేఖ గతంలో ఉచ్చ ఆగడం లేదా అని అనలేదా..? ఇంకా ఆమె గతంలో మాట్లాడిన బూతు మాటలు గుర్తు తెచ్చుకోవాలి. గతంలో ఇదే కొండా సురేఖ మాట్లాడిన వీడియోలు పంపిస్తా మీకు కావాలంటే.. ఇదే కొండా సురేఖ హీరోయిన్ల ఫోన్లు టాప్ చేశారని కామెంట్లు చేశారు. ఆమె ఆరోపణలు చేసిన వాళ్లు మహిళలు కాదా? వాళ్లకు మనోభావాలు ఉండవా? మాపైన అడ్డగోలు ఆరోపణలు చేసినప్పుడు మా ఇంట్లో ఉన్న మహిళలు బాధపడలేదా? ఇదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలన్నీ మీకు, మంత్రులకు పంపిస్తా.. వెంటనే ముఖ్యమంత్రి నోటిని ఫినాయిల్ వేసి కొండా సురేఖ, మంత్రులు కలిసి కడగాలి అని కేటీఆర్ సూచించారు.





# యువతి అదృశ్యం కేసు

### పోలీసుల తీరుపై ఆగ్రహించిన హైకోర్టు




**హైదరాబాద్, అక్టోబర్ 2 :** నగర పోలీసులపై తెలంగాణ హైకోర్టు సీరియస్ అయ్యింది. యువతి మిస్సింగ్ కేసులో నిర్లక్ష్యం వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కారం చేసిన అధికారులకు చురకలు అంటించింది. కేసు విషయంలో సీనియర్ అధికారిని నియమించాలంటూ చెప్పినా సరే నిర్లక్ష్యం వహించడంపై మండిపడింది. కుమార్తె కోసం తండ్రి పడుతున్న ఆవేదన కనిపించడం లేదా అంటూ పోలీసులను ప్రశ్నించింది. వెంటనే కేసు పరిష్కారానికి సీనియర్ అధికారిని నియమించి యువతి ఆచూకీ కుటుంబసభ్యులకు తెలపాలంటూ మరోసారి ఆదేశాలు జారీ చేసింది. హైదరాబాద్ పాతబస్తీ మీర్ చౌక్ ప్రాంతానికి చెందిన దిలీప్ ధారకు దీపికా ధార అనే 19సంవత్సరాల కుమార్తె ఉంది. ఆమె బషీర్‌బాగ్‌లోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుతోంది. అయితే ఈ ఏడాది ఏప్రిల్ 29న అర్ధరాత్రి నుంచి కుమార్తె దీపికా ధార కనిపించకపోవడంపై అతను మీర్ చౌక్ పోలీసులను ఆశ్రయించాడు. తన కూతురిని నాందెడ్ జిల్లా మహారాష్ట్రకు చెందిన షేక్ రెహానా పాషా అనే వ్యక్తి ఎత్తుకెళ్లాడంటూ ఫిర్యాదు చేశారు. షేక్ పాషా యువతికి మాయమాటలు చెప్పి తీసుకెళ్లాడంటూ ఆయన ఫిర్యాదులో తెలిపారు. అలాగే తన కుమార్తె అతని ఖాతాకు తన ఫోన్ నుంచి రూ.12వేలు పంపిందని, బీరువాలో దాచిన రూ.25వేలు కూడా తీసుకెళ్లిందని పేర్కొన్నారు. వెళ్లే సమయంలో ఇంటి మెయిన్ డోర్‌కు సైతం తాళం వేసిందని తెలిపారు. ఉదయం లేచి తాము ఎంత వెతికినా ఆమె ఆచూకీ లభించలేదని పోలీసులకు వివరించారు. ఫిర్యాదు స్వీకరించిన మీర్ చౌక్ పోలీసులు దర్యాప్తు చేస్తామని చెప్పి దిలీప్ ధారను ఇంటికి పంపించారు. అయితే బాధితుడు దిలీప్ ధార తన కుమార్తె కోసం రోజుల తరబడి స్టేషన్ చుట్టూ తిరిగాడు. ఎన్ని రోజులైనా వారి నుంచి ఎటువంటి సమాచారం లేదు. పైగా పోలీసుల నుంచి నిర్లక్ష్యపు సమాధానాలు వచ్చాయి. దీంతో విసిగిపోయిన బాధితుడు తన కుమార్తె దీపికా ఆచూకీ తెలిపేలా పోలీసులను ఆదేశించాలంటూ హెబియస్ కార్పస్ రిట్‌తో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు విచారణ చేపట్టిన ధర్మాసనం కేసు పరిష్కారానికి ఓ ప్రత్యేక సీనియర్ అధికారిని నియమించాలని నగర పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. అయితే హైకోర్టు ఆదేశించినప్పటికీ పోలీసులు అధికారిని నియమించలేదు. దీనిపై బాధితుడు మళ్లీ పోలీసుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయింది. ఇదే విషయాన్ని తెలుపుతూ దిలీప్ మళ్లీ హైకోర్టు మెట్లు ఎక్కారు. దీనిపై విచారణ చేసిన ధర్మాసనం పోలీస్ ఉన్నతాధికారులపై సీరియస్ అయ్యింది. కోర్టు చెప్పినా వినరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి నిర్లక్ష్య ధోరణి సరికాదంటూ హెచ్చరించింది. సీనియర్ అధికారిని నియమించి యువతి ఆచూకీ కుటుంబసభ్యులకు తెలపాలని ఆదేశించింది.



# హైకమాండ్ ముందు గులాములేనా?

## మారని కాంగ్రెస్ వైఖరితో పాలనలో ఇబ్బందులు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 :** కాంగ్రెస్ హైకమాండ్ తన పాత విధానాలు వదులు కోవడం లేదు. ఇంకా ఫ్యూడల్ విధానాలు కొనసాగిస్తోంది. రాష్ట్రాల సిఎంలు సామంత రాజుల్లా ఢిల్లీ చుట్టూ పరుగెత్తాల్సి వస్తోంది. నెలలో కనీసం ఓ రెండు సార్లయినా హైకమాండ్‌ను కలవాల్సిందే. పాలనలో స్వంతంగా నిర్ణయాలు తీసుకోలేని దుస్థితి ఏర్పడింది. ఏ పని చేపట్టాలన్న అనుమతి కోసం ఢిల్లీ వెళ్లాల్సి రావడం దారుణం కాక మరోటి కాదు. ఫోన్లు అందుబాటులో ఉన్నా నేరుగా కలవాల్సిందే. దీంతో పాలనపై సక్రమంగా దృష్టి సారించే అవకాశం రావడం లేదు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైకమాండ్ హఠాత్తుగా ఢిల్లీకి పిలిపించుకుంది. ఓ వైపు కూల్చివేతల విషయంలో హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సమయంలో హైకమాండ్ పిలవడంతో అందరూ ఏదో ఉందని అనుకుంటున్నారు. కానీ రేవంత్ రెడ్డిని హైకమాండ్ ఎందుకు పిలిపించిందన్న దానిపై స్పష్టత లేదు. ఖాళీగా ఉన్న ఆరు మంత్రి పదవుల్లో నాలుగింటిని భర్తీ చేయాలని రేవంత్ చాలా కాలంగా విజ్ఞప్తి చేస్తున్నారు. తన చాయిస్ గా పేర్లు కూడా ప్రకటించారు. కానీ హైకమాండ్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాలేదు. పార్టీ కార్యక్రమాలకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు పీసీసీ చీఫ్ ను మాత్రం నియమించారు. రేవంత్ రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేసిన తర్వాత కూల్చివేతల అంశంపై తీవ్ర వ్యతిరేక ప్రచారం జరుగుతోంది. ఒక్క ప్రైవేటు ఆస్తిని కూల్చకపోయినా.. ప్రభుత్వ, చెరువుల భూముల్లో ఉన్న వాటినే కూలుస్తున్నా వ్యతిరేకత కనిపిస్తోంది. మొదట ఫామ్ హౌస్‌లు.. నాగార్జున ఎన్ కన్వెన్షన్ కూల్చినప్పుడు అందరూ అభినందించారు. కానీకబ్జాలు చేసిన కట్టి సామాన్యులకు అమ్మేసిన ఇళ్లను కూల్చివేస్తున్నప్పుడు వ్యతిరేకత వచ్చింది. ఆ కూల్చివేసిన ఇళ్లకు ప్రభుత్వ సంస్థలే అనుమతులు, రిజిస్ట్రేషన్లు చేయడమే దీనికి కారణం. ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసి.. ప్రభుత్వమే కూల్చివేస్తే ఎట్లా అన్న విమర్శలు వచ్చాయి. హైకోర్టు కూడా ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో కూల్చివేతలపై జోరు తగ్గించాలని సలహా ఇచ్చేందుకు హైకమాండ్ పిలిపించిందని అంటున్నారు. రేవంత్ రెడ్డి దూకుడు పార్టీకి నష్టం చేస్తుందని సీనియర్ నేతలు ఫిర్యాదు చేశారన్న అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. రేవంత్ రెడ్డికి మొదటి నుంచి హైకమాండ్ ఫ్రీ హ్యాండ్ ఇవ్వడం లేదు. సీఎం పదవి ఇచ్చినా సీనియర్లకూ ప్రాధాన్యం ఇస్తున్నారు. చాలా అంశాల్లో నాన్చి నాన్చి నిర్ణయాలు చెబుతున్నారు. పదే పదే ఢిల్లీకి పిలిపిస్తున్నారు. ఈ పరిణామాలతో పాటు మంత్రి పదవుల భర్తీ విషయంలో రేవంత్ మాటలకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. కీలక శాఖలకు మంత్రులు లేకపోవడం వల్ల సమస్యలు వస్తున్నాయని విస్తరణకు అనుమతి ఇవ్వాలని అడిగినా ప్రయోజనం లేకపోయింది. ఈ పరిణామాలతో రేవంత్‌రెడ్డి కూడా అసంతృప్తికి గురవుతున్నారని చెబుతున్నారు. ప్రస్తుత పరిణామాలతో రేవంత్ దూకుడు ఇక తగ్గుతుందా అన్న ప్రచారం కాంగ్రెస్ వర్గాల్లో ప్రారంభమయింది. కానీ రేవంత్ వర్గీయులు మాత్రం.. సోషల్ మీడియాలో చేసే ప్రచారానికి.. ఢిల్లీలో జరిగే దానికి చాలా తేడా ఉంటుందని అంటున్నారు. ముందు ముందు హైకమాండ్ .. రేవంత్ కు పూర్తి స్థాయిలో ప్రాధాన్యత కల్పిస్తారని అంటున్నారు. మొత్తంగా తెలంగాణ పర్యటన తర్వాత రేవంత్ తీసుకోబోయే నిర్ణయాల్లో ఉండే మార్పును బట్టి హైకమాండ్ నుంచి ఆయనకు ఎలాంటి సందేశం వచ్చిందన్నదానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.




# గాంధీ, శాస్త్రిలకు కేటీఆర్‌ని వాళి

## కాంగ్రెస్ పాలనపై గాంధీలు స్పందించాలని సూచన

**హైదరాబాద్, అక్టోబర్ 2 :** కాంగ్రెస్ ప్రభుత్వం అమానవీయంగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బలహీనుల పట్ల కర్కశత్వంతో వ్యవహరించాల్సిన అవసరం లేదని హితవు పలికారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్ర పటాలకు కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. సత్యాగ్రహంతో ప్రపంచాన్ని మేల్కొలిపిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు. నెల్సన్ మండేలా లాంటి నాయకులకు స్ఫూర్తినిచ్చిన గొప్ప వ్యక్తి గాంధీజీ అని అన్నారు. సమాజంలో ఉండే అత్యంత బలహీనమైన వ్యక్తిని, ఆ సమాజం, ఆ ప్రభుత్వం ఎట్లా ఆదరిస్తున్నదనే దాన్నిబట్టి ఆ ప్రభుత్వం, వ్యవస్థ యొక్క గొప్పతనం తెలుస్తుందని మహాత్మా గాంధీ గారు స్వయంగా చెప్పారని కేటీఆర్ తెలిపారు. ఈ మాట సరిగ్గా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇప్పుడు గుర్తు చేయాల్సిన అవసరం ఉన్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో రాష్ట్రంలోని పేదలు బాధపడుతున్నారని అన్నారు. ప్రభుత్వ అమానవీయ పాలనపై ఢిల్లీలోని ప్రస్తుత గాంధీలు స్పందించాలని కోరారు. డీపీఆర్ లేకుండా ఇండ్లు కూలగొట్టే ప్రయత్నాలను విరమింపజేయాలని విజ్ఞప్తిచేశారు. దీనిపై మానవత్వంతో ముందడుగు వేయాలన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ భారత్

- ప్రజలు ఇందులో విరివిగా పాల్గొనాలి
- స్వచ్ఛభారత్ స్ఫూర్తిని బలోపేతం చేద్దాం
- విద్యార్థులతో కలసి స్వచ్ఛభారత్‌లో ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ, అక్టోబర్ 2 :** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రజలు సైతం పాల్గొనాలని ఈసందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. 'నేను, నా యువ స్నేహితులతో కలిసి స్వచ్ఛత అభియాన్‌లో భాగమయ్యాను. మీరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను. ఈ చొరవ స్వచ్ఛభారత్ స్ఫూర్తిని మరింత బలోపేతం చేస్తుంది' అని మోదీ తన ఎక్స్‌లో పేర్కొన్నారు. ఇక, ప్రధాని మోదీ పిలుపుమేరకు పలువురు రాజకీయ నాయకులు స్వచ్ఛ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, కిషన్‌రెడ్డి, రాజీవ్‌రంజన్, ముఖేశ్ మాండవీయతో పాటు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు పాల్గొన్నారు. 2014 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ 'స్వచ్ఛ్ భారత్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం మరుగుదొడ్ల నిర్మాణం, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యం. స్వచ్ఛభారత్ కార్యక్రమం విజయవంతమవడానికి కోట్లమంది భారతీయులే కారణమని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ప్రజలు ఎక్కువగా తమంత తాముగా పాల్గొన్నప్పుడే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని అన్నారు. దేశం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోందని, కానీ వాటిని చూసి మనమెప్పుడూ పారిపోలేదు. ధైర్యంగా ముందుకుసాగుతున్నాం, వాటిని అధిగమించేందుకు ప్రయత్నిస్తున్నాం. వెయ్యి మంది మహాత్మాగాంధీలు, లక్ష మంది నరేంద్రమోదీలు, అన్ని రాష్ట్రల సీఎంలు, ప్రభుత్వాలు వచ్చినా.. స్వచ్ఛ్ఇండియా సాకారం కాలేకపోయేది. కానీ కోట్ల మంది భారతీయుల వల్ల అది సాధ్య పడిందని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే కార్యక్రమం ముందుకు సాగుతుందని అన్నారు. స్వచ్ఛభారత్ ఉద్యమం వల్ల సమాజంలో సానుకూలమైన పోటీ వాతావరణం నెలకొందని అంటూ అది స్వచ్ఛ ర్యాంకులను చూస్తే తెలుస్తోంది. ఈ ఉద్యమం కోసం ప్రజలు ఎంత కృషి చేశారో అర్థమవుతోంది. దేశమంతా క్లీన్ ఇండియా ప్రచార కార్యక్రమాన్ని స్వాగతించింది. ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. నేడు ఇది సామాన్యుడి ప్రచార కార్యక్రమని మోదీ పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ కల సాకారం కావడానికి వెయ్యి మంది మహాత్మా గాంధీలు, లక్ష మంది నరేంద్ర మోదీలు సరిపోరని, ఇది ప్రజా ఉద్యమమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. భారత్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నదని, అంతమాత్రాన మనం వాటి నుంచి దూరంగా పారిపోమని మోదీ స్పష్టంచేశారు. సవాళ్లకు ఎదురొడ్డి నిలిచి, వాటిని అధిగమిస్తామని ఆయన అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ వల్ల ఓ సానుకూల పోటీ దేశంలో నెలకొని ఉన్నదని చెప్పారు. కొందరు ఇప్పటికీ స్వచ్ఛభారత్ ను హేళన చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోడీ వాపోయారు. స్వచ్ఛ భారత్ ప్రభుత్వ కల కాదు? దేశ ప్రజల కల కావాలన్నారు. తనకు పూర్తి విశ్వాసం ఉందని.. అనుకున్నది సాధిస్తామన్నారు. మహిళలకు ఉన్నంత సంస్కారం పురుషులకు లేకుండా పోతుందని.. బహిర్భూమి విషయంలో పురుషుల ప్రవర్తనే దీనికి నిదర్శనమన్నారు. స్వచ్ఛతను సరిగ్గా అర్థం చేసుకోలేకపోతున్నారని అన్నారు. అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. స్వచ్ఛతకు ర్యాంకులు కేటాయించడం వల్ల సంస్థలు పోటీ పడి మరీ పరిసరాల పరిశుభ్రత కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. స్వచ్ఛ భారత్ అభియాన్‌ను ప్రారంభించినపుడు చాలా మంది విమర్శించారు. ఇప్పుడు దాని ఫలితాలు ఏంటో స్పష్టంగా కనిపిస్తున్నాయి అని మోదీ అన్నారు. ఈ మిషన్‌లో మీడియా పాత్రను కూడా ఈ సందర్భంగా మోదీ ప్రశంసించారు. ఈ కార్యక్రమానికి ముందు గాంధీ జయంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో మహాత్మునికి నివాళులర్పించారు.

# హైడ్రాకు మరిన్ని అధికారాలు

## ఆర్డినెన్సు ఆమోదించిన గవర్నర్

**హైదరాబాద్, అక్టోబర్ 2 :** హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్ ప్రొటెక్షన్ హైడ్రాకు హై పవర్స్ వచ్చాయి. హైడ్రా ఆర్డినెన్స్‌కు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఇకపై హైడ్రాకు ప్రత్యేక చట్టం కల్పించారు. మున్సిపల్ చట్టంలో 374 – బీ సెక్షన్ చేరుస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసింది. హైడ్రాకు ఎదురవుతున్న ఆటంకాలు తొలగిస్తూ ప్రత్యేక ఆర్డినెన్స్ రూపకల్పన చేసింది. ఈ ఆర్డినెన్స్‌ను కేబినెట్ ఆమోదం తెలపడంతో ఫైల్‌ను రాజ్ భవన్‌కు పంపింది. ఈ ఆర్డినెన్స్‌కు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదం తెలిపారు. గవర్నర్ వ్యక్తం చేసిన పలు సందేహాలకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ వివరణ ఇచ్చారు. ప్రభుత్వ వివరణలతో సంతృప్తి చెందిన గవర్నర్ హైడ్రా ఆర్డినెన్స్ ల్‌పై సంతకం చేశారు. దీన్ని రాజ్ భవన్ వర్గాలు అధికారికంగా వెల్లడించాయి. జీహెచ్‌ఎంసీ చట్టం 1955లో 374 బీ సెక్షన్ చేరుస్తూ ఆర్డినెన్స్ జారీ చేశారు. ఓఆర్ఆర్ పరిధి వరకు ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, నాలాలు పరిరక్షిస్తూ సర్వాధికారాలు ఇచ్చేలా చట్టం రూపొందించారు. జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో, వాల్టాయాలోని అధికారాలు హైడ్రాకు బదలాయించారు. కాగా మూసీ సుందరీకరణలో మరో అడుగుపడింది. డ్రోన్ సర్వే ద్వారా గుర్తించిన నదీ గర్భం (రివర్ బెడ్)లో ఉన్న ఇళ్ల కూల్చివేత మొదలైంది. స్వచ్ఛందంగా తరలివెళ్లినవారి నివాసాలను తొలగిస్తున్నారు. వీరికి డబుల్‌బెడ్ రూం ఇళ్ల తాళాలు అప్పగించాకనే.. మూసీలో ఖాళీ చేసిన ఇళ్లను పడగొడుతున్నారు. ప్రజలు నివసిస్తున్న వాటి జోలికి వెళ్లడం లేదు. మంగళవారం రెవెన్యూ అధికారులు, పోలీసుల పర్యవేక్షణలో హైదరాబాద్‌లోని నాంపల్లి, సైదాబాద్, హిమాయత్‌నగర్ మండలాల పరిధి శంకర్‌నగర్, వినాయక వీధిలో ఇళ్ల కూల్చివేత చేపట్టారు. ఈ ప్రాంతాల్లో 333 నిర్మాణాలుండగా 300 ఇళ్లకు రివర్ బెడ్ మార్కింగ్ పెట్టారు. 83 ఇళ్లను పడగొట్టినట్లు అధికారులు తెలిపారు. వీటిలో ఎక్కువగా రేకుల షెడ్లు ఉన్నాయి. వస్తువుల తరలింపునకు ప్రత్యేక వాహనాలను అందుబాటులో ఉంచారు. నిర్వాసితులను మలక్‌పేట్‌లోని పిల్లి గుడిసెలు, ఉప్పల్‌లోని ప్రతాప సింగారంలో ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయానికి తరలిస్తున్నారు. కాగా, శంకర్‌నగర్‌లో కొందరు నిరసన వ్యక్తం చేశారు. చిన్న డబుల్ బెడ్ రూంలలో పెద్ద కుటుంబాలు ఎలా ఉంటాయని వాపోయారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయగా పోలీసులు సముదాయించారు. మూసీతో తలెత్తే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని చాలామంది ఖాళీ చేసేందుకు ముందుకొస్తున్నారు. ఇద్దరు, ముగ్గురు పిల్లలున్న కుటుంబాలు సంతోషంగా వెళ్తుండగా, 6 నుంచి 10 మంది ఉన్నవారు భావోద్వేగానికి గురవుతున్నారు. శనివారం నుంచి 148 మంది వెళ్లినట్లు హైదరాబాద్ ఆర్డీవో మహిపాల్ తెలిపారు. నాంపల్లి నుంచి జియాగూడలోని డబుల్ బెడ్‌రూంలకు 24 మందిని తరలించినట్లు చెప్పారు. మూసీ సుందీకరణ ప్రాజెక్టులో.. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో డ్రోన్ సర్వే ద్వారా 2,166 నిర్మాణాలను గుర్తించారు. 1,478 ఇళ్లకు రివర్ బెడ్ మార్కింగ్ వేశారు. హైదరాబాద్ జిల్లాలో 1,595 నిర్మాణాలకు గాను 1,333కు మార్కింగ్ పెట్టారు. అధికారులు కౌన్సెలింగ్ ఇస్తూ డబుల్ బెడ్‌రూమ్‌లకు తరలించే చర్యలు తీసుకుంటున్నారు. నిర్వాసితుల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు మూసీ ఇబ్బందులు తీరినట్లేనని భావిస్తుండగా.. మరికొందరు తమకు తీరని అన్యాయం చేస్తున్నారని విలపిస్తున్నారు. 30, 40 గజాల్లో ఉంటున్నవారికి, 100–150 గజాల్లో రూ.లక్షలతో ఇల్లు కట్టుకున్నవారికి డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లకు వెళ్లినవారిలో కొందరు సౌకర్యాలు లేవని ఆరోపిస్తున్నారు. అప్పటికే ఆ ఇళ్లలో ఉన్నవారు సహకరించడం లేదని.. ఈ సమస్య నివారణకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు అధికారులు చెప్పారు. మూసీ నిర్వాసితుల సమస్యలు తెలుసుకునేందుకు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు.






# డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన

- 238 ప్రాంతాల్లో నేటి నుంచి పైలట్ సర్వే
- నేడు ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 2 :** కుటుంబ డిజిటల్ హెల్త్ కార్డు ప్రొఫైల్ రూపకల్పన పక్రియను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్నది. ఈ మేరకు డిజిటల్ హెల్త్ కార్డును అమల్లోకి తీసుకుని రాబోతున్నది. ఎలాంటి భేదాలు లేకుండా ప్రజలందరికీ హెల్త కార్డుల వివరాలు పొందు పర్చనుంది. ఈ మేరకు గురువారం పైలెట్ ప్రాజెక్ట్‌ను సిఎం రేవంత్ ప్రారంభిస్తారు. మరోవైపే ఈ అంశంపై చర్చించిన రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి హెల్త్ ప్రొఫైల్ రూపొందించి, ప్రత్యేక నంబరుతో స్మార్ట్ కార్డులివ్వనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు 119 నియోజకవర్గాల్లోని 238 ప్రాంతాల్లో పైలట్ సర్వే నిర్వహిస్తున్నారు. పైలట్ ప్రాజెక్టును సీఎం రేవంత్ రెడ్డి గురువారం ప్రారంభిస్తారు. అత్యంత ప్రాముఖ్యం కలిగిన ఈ కార్డుల కోసం పొరపాట్లకు తావు లేకుండా వివరాలు నమోదు చేయించాలని కలెక్టర్లను ఇప్పటికే ఆదేశించారు. నియోజకవర్గంలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతాన్ని ఎంచుకుని ఎన్యుమరేషన్ చేపడతారు.. ఒకవేళ పూర్తిగా అర్బన్ ప్రాంతమైతే రెండు వార్డులు/డివిజన్లు ఎంచుకుంటారు. ప్రతి నియోజకవర్గానికి ఆర్డీవో స్థాయి, జోనల్ కమిషనర్ స్థాయి అధికారులను, మండలానికైతే ఒక తహసీల్దారును ప్రత్యేకాధికారులుగా నియమించారు. కుటుంబసభ్యుల వివరాల నమోదు, మార్పుచేర్పుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా డిజిటల్ సర్వేకు అధికారులు రంగం సిద్ధం చేశారు.

ఉద్యమ కెరటం
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM
గురువారం
3 అక్టోబర్ 2024











# వందకు ఆలౌటైనా ఫర్వాలేదు: రోహిత్

కాన్పూర్: బంగ్లాదేశ్‌తో రెండో టెస్ట్‌లో ఫలితాన్ని రాబట్టేందుకు తాము వంద రన్స్‌కు ఆలౌటైనా ఫర్వాలేదనుకున్నామని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అన్నాడు. ఈ వ్యూహంతోనే వీలైనంత వేగంగా, రిస్క్‌తో ఆడామని స్పష్టం చేశాడు. 'అప్పటికే మేం రెండున్నర రోజుల ఆటను కోల్పోయాం. నాలుగో రోజు ఆట మొదలైనప్పుడే బంగ్లాను త్వరగా ఆలౌట్ చేయాలనుకున్నాం. ఆ తర్వాత మా బ్యాటింగ్‌పై దృష్టి పెట్టాలనుకున్నా... ప్రత్యర్థి స్కోరుపై ఇది ఆధారపడి ఉంటుంది. రెండో ఇన్నింగ్స్‌లో బంగ్లా స్కోరు తక్కువగా ఉంటే మేం వీలైనంత వేగంగా బ్యాటింగ్ చేయాలని ముందుగానే ప్లాన్ చేశాం. చిన్న టార్గెట్‌ను ఈజీగా ఛేదించాం. అయితే ఈ పిచ్‌పై బౌలర్లు పెర్ఫామెన్స్ సూపర్బ్. ఏమాత్రం సహకారం లేకపోయినా బంగ్లాను ఆలౌట్ చేయడంలో వాళ్లు కీలక పాత్ర పోషించారు. అదే మాకు కలిసొచ్చింది. గెలవాలనే ఒకే ఒక్క మైండ్‌సెట్‌తో మేం ఈ మ్యాచ్ ఆడాం..' అని రోహిత్ పేర్కొన్నాడు. క్రికెట్‌ను ముందుకు తీసుకెళ్లే క్రమంలో కొత్త వారితో కలిసి ఆడాల్సి వస్తుందని కోచ్ గంభీర్ గురించి వ్యాఖ్యానించాడు. 'ప్లేయర్లు ఒక్కో దశలో వేర్వేరు వ్యక్తులతో కలిసి పని చేయాల్సి వస్తుంది. ద్రవిడ్‌తో మా ప్రయాణం అద్భుతంగా సాగింది. కానీ ఆటతో పాటే మనమూ కొత్త వారితో ముందుకు సాగాలి. గంభీర్‌తో కలిసి నేను చాలా మ్యాచ్‌లు ఆడా. అతని మైండ్‌సెట్ ఎలా ఉంటుందో తెలుసు. ప్లేయర్లు తమకు నచ్చిన విధంగా ఆడటానికి కావాల్సినంత స్వేచ్ఛను ఇస్తాడు' అని హిట్‌మ్యాన్ వ్యాఖ్యానించాడు.

## భయపెట్టిన రోహిత్ సేన.. కెప్టెన్సీకి సౌథీ రాజీనామా





కాన్పూర్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు టెస్టులో రోహిత్ సేన అద్భుత విజయం సాధించిన విషయం విదితమే. వర్షం కారణంగా మొదటి మూడు రోజుల ఆట తుడిచిపెట్టుకుపోయినప్పటికీ.. చివరి రెండు రోజుల్లో మ్యాచ్ ముగిచింది. ఈ మ్యాచ్ ఫలితం న్యూజిలాండ్ క్రికెట్‌పై ప్రభావం చూపింది. సొంతగడ్డపై భారత జట్టు ఆట తీరు చూసి కివీస్ టెస్ట్ కెప్టెన్ టిమ్ సౌథీ నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. మరో వారం రోజుల్లో అనగా అక్టోబర్ 16 నుంచి భారత్- న్యూజిలాండ్ జట్ల మధ్య మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సమయంలో కెప్టెన్సీకి సౌథీ రాజీనామా చేయడం కివీస్ జట్టును కలవరపెడుతోంది. 2008లో న్యూజిలాండ్ తరఫున అరంగేట్రం చేసిన ఈ పేసర్.. 102 టెస్టుల్లో 382 వికెట్లు తీసిన జట్టులో కీలక ఆటగాడిగా ఉన్నాడు. అలాంటి ప్లేయర్ భారత పర్యటనకు ముందు తప్పుకోవడం ఆ జట్టు ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తోంది.

# పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్‌కు బిగ్ షాక్..

## టీ20 కెప్టెన్సీకి బాబర్ ఆజం రాజీనామా



పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు కెప్టెన్ బాబర్ ఆజం ఊహించని షాకిచ్చాడు. టీ20 ఫార్మాట్ జట్టు నాయకత్వ బాధ్యతల నుంచి స్వచ్ఛదంగా వైదొలుగుతున్నట్లు ప్రకటించాడు. అయితే, ఇప్పటికే తన నిర్ణయాన్ని పీసీబీకి తెలియజేసినట్లుగా బాబర్ పేర్కొన్నారు. అందుకు వారు కూడా సమ్మతించారని తెలిపారు. ఈ మేరకు అతడు తన నిర్ణయాన్ని (ట్విట్టర్) వేదికగా వెల్లడించారు. కెప్టెన్సీ చేయడం కష్టంతో కూడకున్నదని, ఆ బాధ్యత వల్ల తనపై తీవ్ర ఒత్తిడి ఉంటుందని బాబర్ ఆజం అన్నారు. ప్రస్తుతానికి కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకుని తన బ్యాటింగ్ ఫామ్, ఫుట్‌వర్క్‌పై దృష్టి పెట్టనున్నట్లుగా పేర్కొన్నాడు. ఈ మేరకు అతడు ట్విట్టర్‌లో 'దేశానికి నాయకత్వం వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నా. కెప్టెన్సీ నుంచి తప్పుకుని నా వ్యక్తిగత ఫామ్‌పై దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది. కెప్టెన్సీ అనేది ఒక చక్కటి అనుభవం, కానీ, అది నాపై భారాన్ని పెంచింది. ముందుగా నా బ్యాటింగ్‌ను ఆస్వాదించాలనుకుంటున్నా. అదేవిధంగా కుటుంబంతో ఎక్కువ సమయం గడపాలని అనుకుంటున్నా. ఆ విషయాలు నాకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తాయి' అంటూ బాబర్ ఆజం (ట్విట్టర్) వేదికగా పోస్ట్ పెట్టాడు. కాగా, పోయిన సంవత్సరం ఏప్రిల్‌లో బాబర్‌ను కెప్టెన్‌గా నియమిస్తూ పీసీబీ నిర్ణయం తీసుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఇప్పటి వరకు బాబర్ మొత్తం 85 టీ20 మ్యాచ్‌ల్లో కెప్టెన్ వ్యవహరించగా.. అందులో 48 విజయాలను జట్టుకు అందించాడు. టీ20 క్రికెట్ చరిత్రలో రెండో అత్యంత విజయవంతమైన టీ20 కెప్టెన్‌గా బాబర్ ఘనత సాధించాడు.



# ఉప్పల్‌లో మ్యాచ్‌కు ఏర్పాట్లు

## భారత్- బంగ్లాదేశ్ టీ20 సిరీస్

బంగ్లాదేశ్‌పై రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ను క్లీన్ స్వీప్ చేసిన భారత్.. తదుపరి టీ20లకు సన్నద్ధమవుతోంది. అక్టోబర్ 06 నుంచి ఈ ఇరు జట్ల మధ్య టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. తొలి టీ20కి సింధియా క్రికెట్ స్టేడియం(గ్వాలియర్) ఆతిథ్యం ఇవ్వనుండగా.. రెండు, మూడు టీ20లు అరుణ్ జైట్లీ స్టేడియం(ఢిల్లీ), రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం(హైదరాబాద్) వేదికగా జరగనున్నాయి. టీ20 సిరీస్‌లో బంగ్లాదేశ్‌కు నజ్ముల్ హొస్సేన్ శాంటో నాయకత్వం వహిస్తుండగా, భారత్‌కు సూర్యకుమార్ యాదవ్ సారథ్యం వహించనున్నాడు. సీనియర్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు అంతర్జాతీయ టీ20ల నుంచి వైదొలగడంతో యువ బ్యాటర్లకు ఈ సిరీస్ ఓ చక్కని అవకాశమని చెప్పుకోవాలి.



# బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి షమీ డౌట్

టీమిండియా ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ షమీ వరల్డ్ కప్ తర్వాత భారత జట్టులో కనిపించలేదు. గాయం కారణంగా దాదాపు 10 నెలలపాటు క్రికెట్ కు దూరంగా ఉన్నాడు. షమీ న్యూజిలాండ్ సిరీస్ తో జరగబోయే టెస్ట్ సిరీస్ అందుబాటులో ఉంటాడనుకుంటే.. ప్రస్తుతం అనుమానంగా మారింది. ఈ టీమిండియా ఫాస్ట్ బౌలర్ కు మరోసారి గాయమైంది. అతనికి మోకాలి గాయం అయినట్టు నివేదికలు చెప్పుకొస్తున్నాయి. రంజీ ట్రోఫీలో మొదటి రౌండ్ లో ఆడదామనుకున్న షమీ.. అందుబాటులో ఉండే అవకాశం లేదు. అతను స్వదేశంలో జరగనున్న న్యూజిలాండ్ సిరీస్ కు దూరమవ్వడం ఖాయమైంది. రిపోర్ట్స్ ప్రకారం ఈ పేసర్ కు 6 నుంచి 8 వారాల రెస్ట్ అవసరమని తెలుస్తుంది. అంటే మరో రెండు నెలల పాటు అతను క్రికెట్ కు దూరంగా ఉండొచ్చు. నవంబర్ 22 నుంచి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ జరగనుంది. ప్రతిష్టాత్మకమైన ఈ ట్రోఫీకి షమీ దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. సుదీర్ఘ పర్యటనలో షమీ 100 శాతం ఫిట్ నెస్ సాధించడం కష్టం. దీంతో ఈ సిరీస్ కు భారత్ కు బిగ్ షాక్ తగలనుంది. టెస్ట్ ఛాంపియన్ షిప్ కు కీలకమైన ఈ ట్రోఫీకి అనుభవజ్ఞుడు షమీ దూరమైతే భారమంతా సిరాజ్, బుమ్రాపై పడనుంది. భారత్ కు నాణ్యమైన మూడో పేసర్ లేడు. గతేడాది వరల్డ్ కప్ లో షమీ 24 వికెట్లు తీసి టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా నిలిచాడు. వరల్డ్ కప్ ఫైనల్ తర్వాత మడమ గాయానికి గురయ్యాడు. ఫిబ్రవరి నెలలో ఎడమ చీలమండకు సర్జరీ చేయించుకున్నాడు. లండన్‌లోని ఓ హాస్పిటల్‌లో ఈ సర్జరీ నిర్వహించారు.

ఉద్యమ కెరటం
నిజం.. రక్షతి రక్షితః
తెలుగు దినపత్రిక
UDYAMA KERATAM TELUGU DAILY



# సినిమా
# CINEMA





## దసరాకు గేమ్ ఛేంజర్ టీజర్ : థమన్

మెగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. 'గేమ్ ఛేంజర్ టీజర్ ఎప్పుడు వస్తుందా అని వెయిట్ చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు సాలిడ్ అప్‌డేట్ ఇచ్చాడు థమన్. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. అయితే ఈ సినిమాను క్రిస్మస్ కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇప్పటినుంచే ప్రమోషన్స్ మొదలుపెట్టారు మేకర్స్. ఇందులో భాగంగానే ఇప్పటికే విడుదల చేసిన.. జరగండి జరగండి, రా మచ్చా, మచ్చా సాంగ్‌లు ఆన్‌లైన్‌లో దూసుకుపోతున్నాయి. అయితే ఈ సినిమా నుంచి టీజర్ ఎప్పుడు వస్తుందా అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఇదే విషయాన్ని అభిమానులు థమన్‌ను అడిగారు. దీనికి సమాధానంగా దసరా కానుకగా రాబోతుందంటూ ప్రకటించాడు. దీంతో అక్టోబర్ 12న ఈ సినిమా టీజర్ రాబోతున్నట్లు తెలుస్తుంది. భారీ బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియార అద్వానీ కథానాయికగా నటిస్తుండగా.. సునీల్, ఎస్ జే సూర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## అనుష్క పెళ్లి పీటలు ఎక్కనుందా?

స్టార్ నటి అనుష్క పెళ్లి కుదిరిందా..త్వరలోనే శుభవార్త వెలువడుతుందా.. ఇప్పుడు ఇదే వార్త హాట్ టాపిక్‌గా మారింది. అక్కినేని నాగార్జున నటించిన సూపర్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసింది మంగళూరు భామ అనుష్కా శెట్టి (. ఆ తర్వాత తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో కలిసి నటిస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగింది. ఓ వైపు గ్లామరస్ పాత్రలు చేస్తూనే మరోవైపు నటనకు ప్రాధాన్యమున్న రోల్స్ చేస్తూ మంచి పేరు సంపాదించింది. అరుంధతి సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ భామ బాహుబలి ఫ్రాంచైజీతో గ్లోబల్ స్టార్ డమ్ సంపాదించుకుంది.బాహుబలి తర్వాత సినిమాలు తగ్గించిన స్వీటీ మరి పెండ్లి పీటలెక్కేదెప్పుడంటూ సోషల్ మీడియాలో చాలాకాలంగా చర్చ నడుస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా దీనికి సంబంధించిన వార్తే నెట్టింట రౌండప్ చేస్తోంది. ఈ భామ త్వరలోనే ఇక ప్రొఫెషనల్ లైఫ్‌కు బ్రేక్ ఇచ్చి వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టేందుకు రెడీ అవుతుందట. తాజా టాక్ ప్రకారం అనుష్క దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్తతో ఏడడుగులు వేయనుందట. అనుష్క కుటుంబసభ్యులు ఈ సంబంధాన్ని కుదిర్చారని, తల్లిదండ్రుల పెండ్లి ప్రతిపాదనకు అనుష్క గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసిందని వార్తలు వస్తున్నాయి. గతేడాది మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో ప్రేక్షకుల ముందు కొచ్చింది అనుష్క. నవీన్ పొలిశెట్టి హీరోగా నటించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది.



## సక్సెస్ అంటే ఇలా ఉండాలి

**- శ్రద్ధా కపూర్**

లేడీ ఓరియంటెడ్ మూవీకి వచ్చాయంటే ఆనందించాలో, ఆశ్చర్యపోవాలో అర్థం కావడం లేదంటున్నారు శ్రద్ధా కపూర్. సక్సెస్ అంటే ఇలా ఉండాలి. జీవితాంతం గుర్తుండిపోయేలా అంటూ వస్తున్న మెసేజ్‌లు చూస్తుంటే కడుపునిండిపోతుందట సాహో బ్యూటీకి. అప్పుడెప్పుడో డార్లింగ్ ప్రభాస్‌తో సాహో చేసిన శ్రద్ధా కపూర్ ఆ తర్వాత సౌత్ వైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఖాన్‌లకు వచ్చే కలెక్షన్లు ఓ లేడీ ఓరియంటెడ్ మూవీకి వచ్చాయంటే ఆనందించాలో, ఆశ్చర్యపోవాలో అర్థం కావడం లేదంటున్నారు శ్రద్ధా కపూర్. సక్సెస్ అంటే ఇలా ఉండాలి. కానీ, నార్త్ లో మాత్రం ఇప్పుడు ఆమె పేరు మారుమోగిపోతోంది. మరి అంత క్రేజ్ ఉన్న ఆ అమ్మణిని సౌత్ మేకర్స్ అప్రోచ్ కాలేదా అనే డిస్కషన్ షురూ అయింది. ఏడాదికి పది లు అక్కర్లేదు.. అప్పుడప్పుడూ స్త్రీ2 లాంటి లు చేస్తే చాలనే ఫీలింగ్ వచ్చిందంటున్నారు శ్రద్ధాకపూర్. స్త్రీ2కి వచ్చిన కలెక్షన్లు చూసి ట్రేడ్ వర్గాలు ఆశ్చర్యపోతుంటే, వారిని చూసి సంబరపడుతున్నానని అంటున్నారు శ్రద్ధా కపూర్. పెద్ద స్టార్లు అక్కర్లేదు. చెప్పాలనుకున్న కథని ఆసక్తికరంగా చెబితే చాలు.. జనాలు ఆదరిస్తారనే విషయం స్త్రీ2తో మరోసారి ప్రూవ్ అయింది. అందుకే నియర్ ఫ్యూచర్‌లో స్క్రీన్‌ప్లే బేస్డ్ మూవీస్‌కి ఇంపార్టెన్స్ ఇవ్వాలనుకుంటున్నానని అంటున్నారు శ్రద్ధ. స్త్రీ2 సక్సెస్ చూశాక, నెక్స్ట్ పార్ట్ ఎప్పుడని అందరూ అడుగుతున్నారట ఈ భామని. అందరిలాగానే తాను కూడా ఫ్రాంచైజీని కొనసాగించే కథ కోసం వెయిట్ చేస్తున్నట్టు చెప్పారు శ్రద్ధా కపూర్. సో.. త్వరలోనే స్త్రీ3 ఉ ండే అవకాశాలు పుష్కలంగా ఉ న్నాయన్నమాట.





## తెలుగులో సక్సెస్‌ఫుల్‌గా జర్నీ మొదలెట్టిన జాన్వీ

ఎప్పుడు.. ఇంకెప్పుడు.. అనే మాటల నుంచి.. ఇదిగో వచ్చేశారహో.. అనే మాటల దాకా సక్సెస్‌ఫుల్‌గా జర్నీ చేశారు శ్రీదేవి డాటర్ జాన్వీ కపూర్. ఆమె తెలుగు ఇండస్ట్రీని పలకరించిన ఈ టైమ్‌లో.. సౌత్‌ని టచ్ చేసిన నార్త్ బ్యూటీల మీద ఫోకస్ మరింతగా పెరుగుతోంది.. ఇంతకీ ఫోకసింగ్ పాయింట్ ఏంటి అంటారా.? దేవర స్క్రీన్ మీద జాన్వీ కనిపించిన సమయం తక్కువ. కానీ ఉన్నంతలో సూపర్ పెర్ఫార్మ్ చేశారు.. ఇదీ నిన్నటి నుంచీ వైరల్ అవుతున్న టాపిక్. దేవర స్క్రీన్ మీద జాన్వీ కనిపించిన సమయం తక్కువ. కానీ ఉన్నంతలో సూపర్ పెర్ఫార్మ్ చేశారు.. ఇదీ నిన్నటి నుంచీ వైరల్ అవుతున్న టాపిక్. ఫస్ట్ పార్టులో నేను చాలా తక్కువ సమయమే కనిపిస్తాను. మీరు ప్రిపేర్ అయిపోండి అని జాన్వీ ముందు నుంచే చెబుతున్నప్పటికీ.. కాస్త దిగాలుగానే కనిపించారు ఫ్యాన్స్. దేవరలో జాన్వీ స్క్రీన్ స్పేస్ గురించి మాట్లాడుకుంటున్నవారికి, కల్కిలో దిశా పాట్ని స్క్రీన్ స్పేస్ గుర్తుకొస్తోంది. సెకండ్ పార్టులో ఆమె ఎంత మేర కనిపిస్తారనే విషయం పక్కనపెడితే ఫస్ట్ పార్టులో చాలా తక్కువ సేపే కనిపించారన్నది అందరూ విట్‌నెస్ చేసిన నిజం.. మొన్నటికి మొన్న దిశ.. ఇప్పుడు జాన్వీ.. స్క్రీన్ స్పేస్ విషయాన్ని పట్టించుకోలేదా.? నెక్స్ట్ చరణ్ లో అయినా జాన్వీ స్క్రీన్ స్పేస్ బాగానే ఉ ంటుందా? అనే మాటలు మొదలయ్యాయి ఫ్యాన్స్ లో. చరణ్ లతో ముడిపెట్టి జాన్వీని మాత్రమే కాదు, మరో బ్యూటీని కూడా వైరల్ చేస్తున్నారు అభిమానులు. ఆమె మరోవరో కాదు కియారా అద్వానీ.
వినయవిధేయరామలో నిరాశపరచిన చెర్రీ, కియారా కాంబో, నెక్స్ట్ గేమ్ చేంజర్లో అయినా మెప్పిస్తుందా అనే మాటలు మొదలయ్యాయి. భరత్ అనే నేను తర్వాత సౌత్‌లో సరైన హిట్ కోసం వెయిట్ చేస్తున్నారు ఈ బ్యూటీ. నార్త్ లో ఇటీవల స్త్రీ2తో మెప్పించిన శ్రద్ధాకపూర్ పరిస్థితి కూడా ఇంచుమించు వీరిలాగానే ఉంది. సాహో ఓవరాల్ కలెక్షన్ల పరంగా ఓకే అనిపించినా, మన దగ్గర మాత్రం అంతగా ఆడలేదు. సో, శ్రద్ధాకపూర్‌ని ఇక్కడ పట్టించుకున్నవారు లేరు. సౌత్‌లో ప్రూవ్ చేసుకోవాలంటే సాలిడ్ హిట్‌తో పాటు మంచి స్క్రీన్ స్పేస్ కూడా కంపల్సరీ అనే విషయాన్ని ఉత్తరాది భామలు అర్థం చేసుకుంటున్నట్టేనా.. ఇప్పుడు ఇదో పెద్ద చర్చ.